بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

బదర్
తెలుగు వార పత్రిక
Weekly
BADAR
Qadian
Telugu

సంపుటి 4
సంచిక 30
వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

25 జులై 2019, 21 జుల్ ఖాయిదా 1440, హి.ఖ, 25 వఫా 1398, హి.శ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلۡتَکُنۡ مِّنۡکُمۡ اُمَّۃٌ یَّدۡعُوۡنَ اِلَی الۡخَیۡرِ وَیَاۡمُرُوۡنَ بِالۡمَعۡرُوۡفِ وَیَنۡہَوۡنَ عَنِ الۡمُنۡکَرِ ؕ وَاُولٰٓئِکَ ہُمُ الۡمُفۡلِحُوۡنَ ○

"మీలో కొందరు ఒక సంఘముగా ఏర్పడి ప్రజలను ఉత్తమత్వమువైపు ఆకర్షించి ఉత్తమత్వమును నేర్పి దౌష్టము నుండి దూరముగా ఉండునట్లు చేయవలెను. ఇట్టి వారికే విజయము చేకూరును." (ఆలే ఇమ్రాన్: 105)

ఇస్లాం ప్రారంభములో ఎదురు దాడులు, బాహ్యా యుద్ధాలు చేయవలసిన అవసరం ఎందుకు వచ్చినదనగా ఆ కాలంలో ఇస్లాం ధర్మ ప్రచారం చేయువారిని ఆధారాలు, నిదర్శనాలతో కాకుండా ఖడ్గాలతో అడ్డుకునేవారు. అందుకోసమే తప్పని పరిస్థితులలో వారి సమాధానములకు ప్రతి సమాధానముగా ఖడ్గాలను పట్టవలసి వచ్చింది. కాని నేడు వ్రాతపూర్వముగా, తప్పుడు ఆధారాలతో ఇస్లాంకు తలంపులు చేకూర్చుతున్నారు. ఈ కారణం వలనే నేడు ఖడ్గపుతో ఇవ్వవలసిన సమాధానమును కలం ద్వారా ఇవ్వాలని అల్లాహ్ తాలా ఆశించడం జరిగింది. రచనలు చేస్తూ వ్యతిరేకులను చిత్తు చేయవలసి యుంది.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### ఇస్లాంకు రెండు రకాల యద్ధ సామర్థ్యములు ఇవ్వబడినవి.

శత్రుదేశ సరిహద్దుల వద్ద రక్షణకోసం కట్టివేసే గుర్రాలను ఏ విధముగా రిబాత్ అంటారో అదే విధముగా మానవునిలో అనుక్షణం షైతాన్‌తో జరుగునట్టి యుద్ధం కొరకు సిద్ధముగా ఉండే, శిక్షణభరితమైన మనస్సును కూడ రిబాత్ అనే అంటారు. ఇస్లాం కొరకు రెండు రకాల యుద్ధ విద్యలు నిర్ధారించడం కూడ వాస్తవమే. మొదటి విద్యాశక్తి ప్రారంభకాలంలో దాడులను ఎదుర్కొనుటకు మరియు ప్రతీకారం తీర్చుకొనుటకు ఇవ్వబడింది. అనగా అరబ్ అవిశ్వాసులు ఇబ్బంధులకు గురి చేయడం, బాధించడం వంటివి చేసినప్పుడు ఒక వెయ్యి మంది ముస్లిం సైనికులు ఒక లక్ష మంది అవిశ్వాసులతో పోరాడి ఎంతో ధైర్య సహసాలను ప్రదర్శించడం జరిగింది. అన్ని పరీక్షల కాలంలో ఆ పవిత్రమైన శక్తులను కీర్తి ప్రతిష్టలకు నిదర్శనము నిచ్చారు. ఆ కాలం గడిచిపోయింది రిబాత్ అనే పదములో దాగిఉన్న యుద్ధ సామర్థ్యత మరియు నైపుణ్యం రెండూ తత్వాలు బహిర్గతమయ్యాయి.

### నేటి కాలంలో అంతర్గత యుద్ధ ఉదాహరణను ప్రదర్శించవలెయును.

మనము ఉన్నటు వంటి నేటి కాలం బాహ్యా యుద్ధాల ఆవశ్యకతను అవసరంను కోరుకోవడం లేదు. ఈ చివరి యుగంలో అంతర్మధన శుద్ధికి చెందిన యుద్ధంను ఆశించడం జరుగుతుంది. ఆధ్యాత్మిక పోరాటం మన ముందు గలదు. ఎందుకనగా నేటి కాలంలో ఆధ్యాత్మికతను నాశనం చేయుటకు ఎన్నో రకాల సాధనాలను, సామానులను సృష్టించారు. అందుకే వాటిని ఎదురించుటకు కూడ మనకు అలాంటి సాధనాలు, సామానులే కావలెను. పైగా ఈ యుగం శాంతి, సామరస్యతల యుగం. మనకు అన్ని రకాల సౌకర్యాలు, సౌలభ్యములు లభించుచున్నవి. ప్రతి వ్యక్తి ఎంతో స్వతంత్రముగా తన ధర్మమును గూర్చి ప్రచారం చేసుకోవచ్చును, ధర్మమును వ్యాపింప జేసుకోవచ్చును. ధార్మిక ఆదేశాలను పాటించవచ్చును. పైగా ఇస్లాం ధర్మము స్వచ్ఛమైన శాంతియుత ధర్మము. నిజమైన శాంతిని, సామరస్యతలను, ఆప్యాయతలను వ్యాపింపజేసేది ఇస్లాం ధర్మము ఒక్కటే. అలాంటి ఈ శాంతి సామరస్యములు గల ఈ కాలంలో గత యుగపు నడవడికలను ప్రదర్శించడంను ఎవరు కోరుకుంటారు?. కావున నేడు కేవలం రెండవ బోధనల ఆచరణనే ప్రదర్శించవలసి యున్నది. అనగా ఆధ్యాత్మిక ప్రగతి కొరకు ప్రయత్నించడం.

హల్వా చౌ ఎక్‌బార్ ఖూర్ దందూ బస్.

### నేటి కాలంలో జిహాద్.

మరొక విషయమేమనగా గత కాలంలో మొదటి ఆదర్శమును ప్రదర్శించడంలో కూడ ఒక ఆంతర్యము దాగియుండేది. అనగా ఆ కాలంలో ధైర్య సాహసాలను ప్రదర్శించడం కూడ అనివార్యమై యుండెను. ఆ కాలపు ప్రపంచములో సాహసాలను ప్రదర్శించడం కీర్తి ప్రశంశలకు నిదర్శనముగా, ఒక విశిష్టతగా భావించేవారు. కాని ఈ కాలంలో మాత్రం యుద్ధంను ఒక ప్రావీణ్యతగా భావిస్తున్నారు. దూరంలో ఉండి కూడ ఒక వ్యక్తి ఫిరంగులను, తుపాకులను పేలుస్తున్నారు. ఆ కాలంలో మాత్రం తమను తాము ఖడ్గాల ముందు నిలబెట్టుకోవడంనే నిజమైన సహసంగా భావించేవారు. నేటి కాలపు యుద్ధ విధ్యలు పిరికిపందల బలహీనతల కవచంగా మారినవి. నేడు ధైర్యంతో ఏ మాత్రం పనిలేదు. నూతన యుద్ధ పరికరాలు, సామాగ్రి, ఫిరంగులను ఒక వ్యక్తి కల్గి ఉండి, వాటిని ఉపయోగించినచో అతడే విజయమును సాధించును. ఆ కాలపు యుద్ధపు లక్ష్యం, ఉద్దేశము విశ్వాసులలో దాగి ఉన్నటువంటి సాహసాలను బహిర్గతపర్చడం. అల్లాహ్ ఆకాంక్ష మేరకు వారు దానిని పూర్తి స్థాయిలో ప్రపంచములో ప్రదర్శించారు. ఇప్పుడు అలాంటి యుద్ధాల అవసరం లేదు. ఎందుకనగా నేటి కాలంలో యుద్ధం కేవలం ఒక ఆటగా, స్వార్థ సాధనముగా, ఒక అస్త్రముగా మారింది. నూతన ఆయుధాలు, క్రొత్త క్రొత్త హువ్యాలు ఎంతో విలువైన, గౌరవమునకు ప్రతీకగా నిలిచిన వీరత్వాన్ని మట్టిలో కలిపివేశాయి. ఇస్లాం ప్రారంభములో ఎదురు దాడులు, బాహ్యా యుద్ధాలు చేయవలసిన అవసరం ఎందుకు వచ్చినదనగా ఆ కాలంలో ఇస్లాం ధర్మ ప్రచారం చేయువారిని ఆధారాలు, నిదర్శనాలతో కాకుండా ఖడ్గాలతో అడ్డుకునేవారు. అందుకోసమే తప్పని పరిస్థితులలో వారి సమాధానములకు ప్రతి సమాధానముగా ఖడ్గాలను పట్టవలసి వచ్చింది. కాని నేడు ఖడ్గాలతో సమాధానము ఇవ్వలేము. ఎందుకనగా నేడు వ్రాతపూర్వముగా, తప్పుడు ఆధారాలతో వ్యతిరేకులు ఇస్లాంకు తలంపులు చేకూర్చుతున్నారు. ఈ కారణం వలనే నేడు ఖడ్గపుతో ఇవ్వవలసిన సమాధానమును కలం ద్వారా ఇవ్వాలని అల్లాహ్ తాలా ఆశించడం జరిగింది. రచనలు చేస్తూ వ్యతిరేకులను చిత్తు చేయవలసి యుంది. కావున నేటి కాలంలో కలంకు బదులుగా ఖడ్గంతో సమాధానము ఇవ్వాలని ప్రయత్నించుట ఎవరికి కూడ తగిన చర్య అనబడదు.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 49-50, ప్రచురణ 2018, ఖాదియాన్)

### 125వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 125వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-** సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 20 మార్చి 2014 తేదీన మస్జిద్ బైతుఫుతుహ్ లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

నేడు ఇక్కడ సూర్య గ్రహణము సంభవించినది. ఈ సందర్భమున ప్రత్యేకముగా దుఆలు, ఇస్తిగ్ఫార్, దాన, ధర్మములు, నమాజ్ చేయాలని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి.

*(సహీ బుఖారి కితాబుల్ కుసూఫ్ ఫి బాబిస్సలాతి ఫీ కూసుఫిష్షంసి, హదీస్:1044, సహీ ముస్లిం కితాబుల్ కుసూఫి వ సలాతిహి బాబ్ జిక్రున్నిదాయి బిసలాతిల్ కుసూఫి .... హదీస్:2117).*

ఎక్కడెక్కడ గ్రహణము సంభవించునని సమాచారము వచ్చినదో అక్కడక్కడ గ్రహణ నమాజ్ చేయాలని ఆదేశించనైనది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పద్ధతి ప్రకారము మేము కూడ ఇక్కడ గ్రహణ నమాజ్ చదివినాము. *(సహీ బుఖారి కితాబుల్ కుసూఫి ఫి బాబి సలాతిన్నిసాయి మఅర్రిజాలి ఫిల్‌కుసూఫి హదీస్:1035).*

సూర్య, చంద్ర గ్రహణము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము మేరకు మసీహ్ మౌవూద్ ఆగమన చిహ్నములలో ఒక గొప్ప చిహ్నము. అల్లాహ్ కృపానుసారము తూర్పు, పడమరలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను బలపరచుటకు సంభవించినది. ఈ విధముగా గ్రహణ సంకేతమునకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, వారి జమాఅత్‌తో ప్రత్యేక సంబంధము గలదు.

నేటి గ్రహణమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ చిహ్నముగా పేర్కొనలేము. సంభవించే గ్రహణములు అల్లాహ్ చిహ్నములలో ఒక చిహ్నము. కాని ప్రత్యేకించలేము. ఈ గ్రహణము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అవతరణ చిహ్నముగా సంభవించిన గ్రహణము వైపు మన దృష్టిని తప్పక మరల్చును. నేడు శుక్రవారము. శుక్రవారమునకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో ప్రత్యేక సంబంధము గలదు. మరల ఇది మార్చి నెల. ఇదే నెలలో మూడు రోజుల తర్వాత 23 మార్చి అనగా మసీహ్ మౌవూద్ దినోత్సవము వచ్చును. ప్రకటన కూడ చేసిరి. అనగా ఈ నెల, ఈ రోజు, ఈ గ్రహణము వివిధ రూపములలో జమాఅత్ చరిత్రను గుర్తు చేయును. కనుక గ్రహణ నమాజ్ ఖుత్బా కొరకు వివిధ సూచనలు సేకరించినప్పుడు జుమా ఖుత్బాలో కూడ గ్రహణము గురించి ప్రస్తావించాలని భావించితిని. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సూర్య, చంద్ర గ్రహణము భవిష్యవాణి (వాస్తవానికిది ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి) గురించి వారి (అ) పలు పంక్తులను ప్రవేశపెట్టాలని లేదా ఒకటి రెండు పంక్తులను ప్రవేశపెట్టాలని ఊహించినాను. ఈ గ్రహణమును చూచి జమాఅత్‌లో చేరి, తమ విశ్వాసమును మెరుగుపరుచుకున్న అనుచరుల పలు సంఘటనలను కూడ వినిపింతును.

నేను చెప్పినట్లు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ గ్రహణములకు చాలా ప్రాముఖ్యత నిచ్చిరి. అందుకే వారి జీవితములో ఒక్క సారి గ్రహణము సంభవించినను, దాని గురించి అనేక హదీసులు గలవు. మొదట ఒక్క హదీసును నేను తెలిపెదను.

హజ్రత్ అస్మా రజియల్లాహు అన్‌హా ఇట్లు ఉల్లేఖించిరి. సూర్య గ్రహణము సంభవించినప్పుడు నేను హజ్రత్ ఆయిషా (రజి) వద్దకు రాగా ఆమెను నమాజ్ చదువుచున్నట్లు నేను చూచినాను. ప్రజలకు ఏమైనది ? ఇప్పుడు నిలబడి నమాజ్ చదువుచున్నారని నేనన్నాను. హజ్రత్ ఆయిషా (రజి) ఆకాశము వైపు సంజ్ఞ చేసి సుబ్హానల్లాహ్ అనిరి. ఏదైనా సంకేతము గలదా ? అని నేను ప్రశ్నించినాను. వారు తల వూపి సంజ్ఞతో అవునని అనిరి. అస్మా ఇట్లనిరి. నేను కూడ నిలబడితిని. తుదకు నేను స్పృహ తప్పిపోయినాను. (అనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చదివించిన నమాజ్ చాలా సుదీర్ఘమై యుండెను.) నేను స్పృహ తప్పి పోయే స్థితి ఏర్పడినప్పుడు నేను నా తలపై నీరు పోసుకున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ ముగించి అల్లాహ్ స్మరణ, ప్రశంసలో నిమగ్నమైరి. అనతంరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేనింతకు ముందు చూడని ప్రతి వస్తువును ఇక్కడ నిలబడిన స్థితిలో చూచినాను. తుదకు స్వర్గము, అగ్నిని కూడ. దజ్జాల్ మోసము వలె లేదా దానిని పోల్చిన విధముగా మీరు సమాధులలో పరీక్షించబడుదురని నాకు దైవవాణి అందినది.

ఇంకా ఇట్లనిరి. మీలో నుండి ఒక వ్యక్తిని తీసుకొచ్చి ఇట్లు ప్రశ్నించబడును. ఈ వ్యక్తి అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి నీకేమి తెలుసు. విశ్వాసుడు లేదా నమ్మకము గల వాడు (ఈ రెండింటిలో ఏదో ఒక పదము వాడినారని అస్మా తెలిపినారు.) ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ ప్రవక్త అని అనును. మీరు మా వద్దకు సంకేతములు, మార్గదర్శనము తీసుకొని వచ్చిరి. మేము తమరిని స్వీకరించి, విశ్వసించి, తమరిని అనుసరించినాము. నీవు మధురమైన నిద్రను ఆస్వాదించమని అతనితో అనబడును. నీవు నిశ్చయముగా విశ్వాసివని మాకు తెలుసు. దాంబికుడు లేదా అనుమానము గల వాడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి వీరు ఎవరో నాకు తెలియదు, వారొక ఒక విషయము చెప్పినట్లు ప్రజలతో నేను విని, నేను కూడ అవునని అన్నానని అనును. *.(సహీ బుఖారి కితాబుల్ కుసూఫి ఫి బాబి సలాతిన్నిసాయి మఅర్రిజాలి హదీస్:1035).*

ఇంకను వారిట్లనిరి. ఇది అల్లాహ్ చిహ్నములలో ఒక చిహ్నము. ఒకరి జీవితము, మరణముతో దీనికి ఎలాంటి సంబంధము లేదు. ఇందులో దుఆ చేయవలెను, పశ్చత్తాపపడవలెను. *(సహీ ముస్లిం కితాబుల్ కుసూఫి వ సలాతిహి బాబ్ జిక్రున్నిదాయి బిసలాతిల్ కుసూఫి హదీస్ : 2117).*

ఇప్పుడు చంద్ర, సూర్య గ్రహణము గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పంక్తిని ప్రవేశపెట్టెదను.

"చిహ్నము తర్వాత చిహ్నము ప్రత్యక్షమగుచున్నను మౌల్వీలు సత్యమును స్వీకరించే వైపు దృష్టి సారించనందుకు నాకు ఆశ్చర్యము కలుగుతుంది. ప్రతి మైదానములో అల్లాహ్ వారికి ఓటమి కలిగించుచున్నాడని కూడ వారు చూడరు. ఏదేని ఒక దైవ బలపరచు సంకేతము వారి పక్షమున కూడ పూర్తి కావాలని వారు ఎంతో ఆశపడుచున్నారు. కాని బలపరిచే బదులు దిన దినము వారి అవమానము, అసఫలము అగుట నిరూపితమగుచున్నది. (అనగా వారి దురదృష్టము, అసఫలము ఋజువగుచున్నది.) కాలజ్ఞానుల ద్వారా వ్యాపించిన వార్తల ప్రకారము వర్తమాన రమజాన్‌లో సూర్య, చంద్ర గ్రహణము సంభవించినప్పుడు మహ్దీ, మసీహ్ ప్రకటితునిగా ఈ ఒక్క వ్యక్తే మైదానములో నిలిచి యున్నాడు, ప్రజలు అతని వైపు మొగ్గు చూపుతారేమోనని మౌల్వీల హృదయములలో అందోళన మొదలయ్యేను. అప్పుడు ఈ సంకేతమును దాచి పెట్టుటకు ప్రథమముగా ఈ రమజాన్‌లో చంద్ర, సూర్య గ్రహణము సంభవించదు, వారి ఇమామ్ మహ్దీ ప్రభవించినప్పుడు సంభవించునని కొందరు ప్రచారము చేయడం మొదలు పెట్టిరి. రమజాన్‌లో చంద్ర, సూర్య గ్రహణము సంభవించిన తర్వాత ఈ చంద్ర, సూర్య గ్రహణము హదీస్ ప్రకారము సంభవించలేదని సాకులు చెప్పిరి. ఎందుకనగా హదీసులలో చద్రునికి మొదటి రాత్రి గ్రహణము, సూర్యునికి మధ్య రాత్రి గ్రహణము సంభవించునని యున్నది." ఇట్లనిరి. "వాస్తవానికి ఈ సూర్య, చంద్ర గ్రహణములో చంద్రునికి 13వ తేదీన రాత్రి గ్రహణము పట్టగా సూర్యునికి 28వ రోజున గ్రహణము పట్టినది.హదీసులో మాసపు మొదటి రాత్రి ఉద్దేశించబడలేదు, ఎందుకనగా మొదటి రాత్రిని **ఖమర్** అనరు. దానిని **హిలాల్** అందురు. హదీసులో **ఖమర్** పదము కాక **హిలాల్** అను పదము తెలుపబడెనని నచ్చజెప్పబడెను. హదీసు భావమేమనగా చంద్రునికి చంద్ర గ్రహణ రాత్రులలోని మొదటి రాత్రి గ్రహణము సంభవించును. అనగా మాసములోని 13వ రాత్రి. సూర్యునికి మధ్య రోజు గ్రహణము సంభవించుననగా సూర్య గ్రహణ తేదీలలోని మధ్య తేదీ 28వ తేదీన గ్రహణము పట్టును. అప్పుడు ఈ అవివేక మౌల్వీలు ఈ వాస్తవమైన భావమును విని తలదించుకొనిరి. అనంతరం హదీసు కథకులలో ఒక వ్యక్తి మంచి వ్యక్తి కాదని నిస్సిగ్గుగా మరో సాకు వెతికిరి. (అనగా హదీసును తెలిపిన వ్యక్తులలో ఒక వ్యక్తి మంచి వాడు కాదు.) (9వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

వివాహ సమయము నాటికి హజ్రత్ జైనబ్ బిన్తె హజష్(రజి) వయసు 35 సం॥లు యుండెను. అరబ్ పరిస్థితులను బట్టి ఈ వయసు ముదిరిన వయసని, పెద్ద వయస్సు అని అనవచ్చును. హజ్రత్ జైనబ్ ఎంతో ధర్మబద్ధురాలు, నిష్టాపరురాలు, పేరు ప్రతిష్టలు గల మహిళ. ఒక విధముగా చూసినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భార్యామణులలో హజ్రత్ జైనబ్ (రజి)తో హజ్రత్ ఆయిషా (రజి) అన్ని విధాలుగా సమానత్వముగా నిలుచు స్థాయి ఉన్నప్పటికి హజ్రత్ ఆయిషా హజ్రత్ జైనబ్ (రజి) స్వంత నిష్టాపరత, పవిత్రతను ఎల్లప్పుడు ప్రశంసించేవారు.

హజ్రత్ జైనబ్ వివాహము తర్వాత మదీనా దాంబికులు ఊహించిన ప్రకారమే చాలా విమర్శలు చేసినారు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ కుమారుడు విడాకులిచ్చిన స్త్రీని వివాహము చేసుకొని తమ స్వంత కోడలును తమ కొరకు ధర్మబద్ధము చేసుకున్నారని బహిరంగంగా విమర్శలు సంధించిరి. అరబ్‌లోని మూర్ఖత్వ ఆచారమునకు ముగింపు పలకడమే ఈ వివాహ ఉద్దేశమైనప్పుడు ఇటువంటి విమర్శలు ఎదురుకావడం కూడ అని వార్యమయ్యెను.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అధిక వివాహములు చేసుకోవడం నిస్సందేహంగా ఒక చరిత్రాత్మక ఘట్టం. హజ్రత్ ఖదీజా తప్ప మిగతా వివాహములన్నియు వారు వృద్ధాప్యములో చేసుకున్నారనే విషయము కూడ చరిత్ర ద్వారా ఋజువైన విషయము. కాని ఎలాంటి ఆధారాలను చూపుకుండా కేవలం శారీరక కోరికలకు తీర్చుకోవడానికే వారు (స) ఇన్ని వివాహాలు చేసుకున్నారని నిర్ధారించుట ఒక చరిత్రకారునికి తగదు, ఒక సత్యవంతుడైన వ్యక్తికి కూడ సరితూగదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం 25 సంవత్సరముల వయసులో 40 సంవత్సరముల పెద్ద వయస్కురాలైన మహిళ వింతతువును వివాహము చేసుకున్న విషయము మియూర్ గారికి తెలియనిది కాదు. అనంతరం 25 సంవత్సరముల వరకు ఈ బంధమును ఎంత చక్కగా, నమ్మకముగా నిర్వర్తించినారనగా ఇందుకు మరో ఉదాహరణ లభించదు.

ఇప్పుడు నేనొక దుఖకరమైన సంఘటన తెలుపదలచితిని. ముబారక్ అహ్మద్ సిద్ధీఖి గారి కుమార్తె అయిన అజీజ ముర్యమ్ సల్మాన్ గుల్ 17 జూన్ తేదీన 25 సంవత్సరముల వయసులో మృతి చెందెను. اناللهوانااليهراجعون కొద్ది రోజుల క్రితమే ఆమె అనారోగ్యము గురించి తెలిసెను. ఆసుపత్రిలో చేర్చబడెను. కాని అల్లాహ్ తఆలా నిర్ణయము విజయము పొంది, ఆమె బ్రతక లేక పోయెను.

సయ్యద్నా అమీరుల్ మువినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 21 జూన్ 2019 ( 21 ఎహ్సాన్ 1398 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

గత ఖుత్బాలో నేను హజ్రత్ జైద్ బిన్ హార్స గురించి ప్రస్తావించు చుంటిని. ఆ సమయంలో హజ్రత్ జైనబ్ బిన్తె హజష్ వివాహం తరువాత కాలంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో జరిగింది అని కూడ తెల్పినాను. ఈ వివాహంను గూర్చి మరి కొన్ని విషయాలు గలవు వాటిని కూడ ప్రస్తావించెదను అని కూడ తెల్పినాను.

వివాహ సమయము నాటికి హజ్రత్ జైనబ్ బిన్తె హజష్(రజి) వయసు 35 సం॥లు యుండెను. అరబ్ పరిస్థితులను బట్టి ఈ వయసు ముదిరిన వయసని, పెద్ద వయస్సు అని అనవచ్చును. హజ్రత్ జైనబ్ ఎంతో ధర్మబద్ధురాలు, నిష్టాపరురాలు, పేరు ప్రతిష్టలు గల మహిళ. ఒక విధముగా చూసినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భార్యామణులలో హజ్రత్ జైనబ్ (రజి)తో హజ్రత్ ఆయిషా (రజి) అన్ని విధాలుగా సమానత్వముగా నిలుచు స్థాయి ఉన్నప్పటికి హజ్రత్ ఆయిషా హజ్రత్ జైనబ్ (రజి) స్వంత నిష్టాపరత, పవిత్రతను ఎల్లప్పుడు ప్రశంసించేవారు. నేను జైనబ్ కంటే గొప్ప సత్యవంతురాలిని చూడలేదు, ఆమె ఎంతో ధర్మబద్ధురాలు, నేరుగా మాట్లాడేవారు, బంధువులను కలుపుకునేవారు, చాలా దానధర్మములు చేసేవారు, పుణ్యము, దైవ సామీప్యమునకు కారణమయగు కర్మలలో సదా చురకుగా వుండేవారని కూడ హజ్రత్ ఆయిషా (రజి) కొనియాడేవారు. కేవలం వారు కొంత ఆవేశపరురాలు. ఆవేశం చెందిన తరువాత మరల వారు చింతించేవారు. దానధర్మములలో వారు కల్గి ఉన్నస్థాయిని గూర్చి తెల్పుచూ హజ్రత్ ఆయిషా (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఒక సందర్భములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించిరి. 'అస్రికున్నలిహోఖన్ బీ అత్వలికున్న యదహు' అనగా నేను మృతి చెందిన తర్వాత అందరికంటే ముందు మీలో అతి పొడుగైన చేతులు గల వారు త్వరగా మృతి చెంది నాతో కలుస్తారు. అందుకు మేము బాహ్య చేతులుగా భావించి మా చేతులను కొలుసుకుంటిమి. కాని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత అందరికంటే ముందు హజ్రత్ జైనబ్ బిన్తె హజష్ మృతి చెందినప్పుడు చేతులు పొడుగ్గా వుండటమనగా మన చేతులు కాక దాన ధర్మములు చేయుటయని తెలుసుకొంటిమి.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. హజ్రత్ జైనబ్ వివాహము తర్వాత మదీనా దాంబికులు ఊహించిన ప్రకారమే చాలా విమర్శలు చేసినారు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ కుమారుడు విడాకులిచ్చిన స్త్రీని వివాహము చేసుకొని తమ స్వంత కోడలును తమ కొరకు ధర్మబద్ధము చేసుకున్నారని బహిరంగంగా విమర్శలు సంధించిరి. అరబ్‌లోని మూర్ఖత్వ ఆచారమునకు ముగింపు పలకడమే ఈ వివాహ ఉద్దేశమైనప్పుడు ఇటువంటి విమర్శలు ఎదురుకావడం కూడ అని వార్యమయ్యెను. ఇచట ప్రస్తావించవలసిన ముఖ్య విషయమమేనగా ఇబ్నె సాద్, తిబ్రి మొదలగు వారు హజ్రత్ జైనబ్ బిన్తె హజష్ వివాహము గురించి ఒక నిరాధార తప్పుడు కథనమును వ్రాసినారు. కాని ఈ కథనం వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వభావం, వ్యక్తిత్వంపై ఆరోపణలు సందించుటకు మంచి అవకాశం లభిస్తుందని పాశ్చాత్య రచయిత్రులు ఆ కథనానికి మరికొన్ని కల్పితాలు జతచేసి ఒక నిరాధారమైన కథనాన్ని సృష్టించారు.

కథనము ఈ విధముగా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జైనబ్ బిన్తె హజష్ వివాహం జరిపించిన కొన్ని రోజుల తరువాత ఏదో ఒక పనిమీద హజ్రత్ జైద్(రజి)ను పిలుచుటకు వారి ఇంటికి వెళ్ళినారు. ఆ సమయంలో అనుకోకుండా హజ్రత్ జైద్ బిన్ హార్స(రజి) ఇంట్లో లేకుండెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుమ్మం వద్ద నిలబడి జైద్(రజి)ను పిలువగా, వారు ఇంట్లో లేరని హజ్రత్ జైనబ్ (రజి) ఇంట్లో నుండి సమాధానమిచ్చిరి. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పిలుపును గుర్తించి వెంటనే బయటికి వచ్చి ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మా తల్లి దండ్రులు మీ కొరకు త్యాగం అవుదురు గాకా! మీరు ఇంట్లోకి రండి అని స్వాగతించిరి. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంట్లోకి వెళ్ళుటకు తిరస్కరించి అక్కడి నుండి వెళ్ళిపోయిరి.

ఈ కథనాన్ని తరువాత కాలపు రచయితలు ఎంత భయంకరముగా వ్రాసారో అది కూడ చూడండి. నవూజుబిల్లాహ్! ఆం హజ్రత్ సల్లల్లాహు

అలైహి వసల్లం పిలుపుకు ఉల్కిపడి లేచిన జైనబ్ (రజి) త్వరత్వరగా బయటికి రావడం జరిగింది. అలా త్వరగా వచ్చే క్రమంలో శరీరంపై చున్ని లేకుండా బయటికి వచ్చారు. మరోవైపు తలుపులు పూర్తిగా తెరచియున్నాయి. అలా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపులు వారిపై పడినవి. అప్పుడు జైనబ్ (రజి) అందమును చూసి హుజూర్ (స) నోటిలో సుబ్హానల్లాహి అజీం, సుబ్హానల్లాహి ముసర్రిఫుల్ ఖులూబ్ అని పదే పదే పఠిస్తూ వెనుదిరిగిరి. అనగా అందరి కంటే గొప్ప వాడైన అల్లాహ్ ఎంతో పవిత్రుడు. ప్రజల హృదయాలు ఆధినములో గల అల్లాహ్ ఎంతో పవిత్రుడు. అతడు కోరుకున్న చోటు హృదయాలను మరల్చును. జైద్ (రజి) ఇంటికి తిరిగి రాగానే, ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆగమనంను గూర్చి హ్రజత్ జైనబ్(రజి) వారికి తెల్పిరి. అందుకు జైద్ (రజి) హుజూర్ (స) ఏదేని విషయంను గూర్చి తెల్పినారా? అని ప్రశ్నించగా, హ్రజత్ జైనబ్ (రజి) ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉచ్చరించిన పదాలను తెల్పుచూ, నేను వారిని ఇంట్లోకి రమ్మని స్వాగతించినను వారు స్వాగతాన్ని స్వీకరించకుండానే వెళ్ళిపోయారని సమాధానమిచ్చిరి. ఈ విషయం విన్న వెంటనే హ్రజత్ జైద్ (రజి) ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఓ రసూలుల్లాహ్! బహుశా మీకు జైనబ్ (రజి) నచ్చి ఉండవచ్చును. ఒకవేళ మీకు ఇష్టమైనచో నేను జైనబ్‌కు విడాకులు ఇచ్చెదను, ఆ తరువాత మీరు వారిని వివాహం చేసుకొండి అని విన్న వించుకొనిరి. అందుకు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం జైద్! దేవునికి భయపడుము! జైనబ్‌కు విడాకులు ఇవ్వకుము అని నచ్చజెప్పిరి. ఈ కథనాన్ని వ్రాయువారు మరల ఇలా వ్రాసిరి. అయినా కూడ జైద్(రజి) జైనబ్ (రజి) విడకులు ఇచ్చిరి. ఈ కథనాన్ని ఇబ్నే సాద్ మరియు తిబ్రిలు ఈ విధముగా పొందుపర్చారు. ఈ కథనాన్ని ఎలాంటి అభ్యంతరములు , ఆరోపణలు, నిందలు తలెత్తని విధముగా కూడ విశ్లేషించవచ్చును. కాని వాస్తవముగా పరిశీలించి చూసినచో ఈ సంఘటన పూర్తిగా అసత్యము, అబద్ధముతో కూడినది. పరిశోధకులు ఈ కథనమును మొత్తం అసత్యము, నిరాధారణమని నిర్ణయించినారు. కథకుల విషయానికి వచ్చినచో ఈ కథనాన్ని ఉల్లేఖించినవారు ఎవరు అని చూసినచో మనకు ఈ కథనము యొక్క వాస్తవము మొత్తం అర్థమవుతుంది. ఈ కథనాన్ని ఎక్కువగా వఖ్దీ మరియు అబ్దుల్లాహ్ బిన్ ఆమీర్ అస్లమీకలే ప్రస్తావించారు. పరిశీలీకులు ఈ ఇరువురిని పూర్తిగా బలహీన కథకులుగా, నమ్మక రహిత కథకులుగా పేర్కొనడం జరిగింది. పైగా వఖ్దీ ఎన్నో తప్పుడు కథనాలను, వాఖ్యాలను పేర్కొనడం జరిగిందని కూడ నిర్ధారించారు. వఖ్దిని మించిన మరొక అసత్య కథకుడు, మోసగాడు ముసల్మానులలో ఎవరు లేరనే విధముగా ప్రాచుర్యం పొందినాడు. హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఇలా పేర్కొన్నారు. పై కథనానికి భిన్నముగా మేము పవిత్ర ఖుర్ఆన్ తరువాత ఎంతో నమ్మకమైన గ్రంథముగా భావించే బుఖారి షరీఫ్‌లో నుండి ఈ హదీస్‌ను ఎంచుకోవడం జరిగింది. ఈ హదీస్‌ను గూర్చి గత జుమాలోనే ప్రస్తావించడం జరిగింది. అదేమనగా జైద్ (రజి) ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని హ్రజత్ జైనబ్ (రజి) వ్యవహారమును గూర్చి పిర్యాదు చేయడం జరిగింది. అందుకు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం జైద్‌తో నీవు దైవభీతిని ఎంచుకొనుము, విడాకులు ఇవ్వకుము అని నచ్చజెప్పడం జరిగింది. ఈ కథనంపై ఎవరు కూడ ఎన్నడు ఎలాంటి అభ్యంతరంను చూపలేదు. కావున రెండు కథనాల దృష్ట్య ఏది సరైనది, ఏది సరికాదు అనే విషయాన్ని అర్ధం చేసుకోవచ్చును.

అంతేగాకా ఆలోచించి చూసినను ఇక్కడ మనకు అర్ధమయ్యే విషయమేమనగా ఇబ్నే సాద్ మరియు ఇతరులు పొందుపర్చిన కథనము పూర్తిగా నిరాధారమైనది. ఎందుకనగా ఒకవైపు జైనబ్ ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మేనత్త కూతురు అని, హుజూర్ (స) జైనబ్ (రజి) వలి(బాధ్యులు)గా ఉంటూ వారి వివాహం జైద్(రజి)తో జరిపించారని అందరు స్వీకరించిన తరువాత, మరోవైపు అప్పటి వరకు ముసల్మాను మహిళలు పరధాను పాటించేవారు కాదనే విషయాన్ని ఎవరు తిరస్కరించ కున్నను, అన్నింటిని మించి పరధా ఆదేశం ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హ్రజత్ జైనబ్ (రజి) వివాహం తరువాత అవతరించినది అనే విషయం స్పష్టమైనప్పుడు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గతంలో ఎన్నడు జైనబ్ (రజి)నను చూడలేదని, జైద్ (రజి) ఇంటికి వెళ్ళినప్పుడు అనుకోకుండా హుజూర్ (స) చూపు జైనబ్ (రజి)పై పడడం వలన హుజూర్ (స) జైనబ్ (రజి) పట్ల మోహితుడైనాడని ఆలోచించడం పూర్తిగా కావాలని నిందించడమే గాని ఇందులో ఎలాంటి సత్యము లేదని అర్థమవుతుంది. ఇంతకు మించి ఈ కథనానికి ఎలాంటి ప్రాముఖ్యతలేదని గ్రహించవచ్చును. అంతకు ముందు కూడ హుజూర్ (స) నిశ్చయముగా వేల సార్లు జైనబ్ (రజి)ను చూసి ఉండవచ్చును. వారి అందచందాలు కూడ హుజూర్ (స)కు పూర్తి తెలిసే ఉండవచ్చును. చున్నిలో ఉండగా చూడడం, చున్ని లేకుండా చూడడం అనే విషయంలో ఏ మాత్రం అర్థం లేదు. దగ్గరి బంధుత్వమైనప్పుడు, పరదా ఆదేశం ఇంకా అవతరించనప్పుడు , వారు అనేక సార్లు ఒకరి ఇంటికి మరొకరు వచ్చిపోతు ఉన్నప్పుడు ఎన్నో సార్లు బహుశ పరదా లేకుండానే జైనబ్ (రజి)ను చూసి ఉండ వచ్చును. అవన్నియు కాకుండా జైనబ్ (రజి) ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను తమ ఇంట్లోకి రమ్మని స్వాగతించినప్పుడు వారు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుకు వచ్చుటకు ధరించవలసిన దుస్తువులన్నియు ధరించి ఉండవచ్చునని ఆ స్వాగతమే తెల్పుతుంది. కావున ఏ కోణంలో చూసినప్పటికి ఈ కథనము కేవలం ఒక కట్టుకథయే అని, ఒక నిరాధరమైన గాధయే అని అర్థమవుతుంది. ఇందులో ఎలాంటి వాస్తవము లేదు. ఈ ఆధారాలన్నింటిని పరిశీలించి ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవితమును, వారి ధర్మబద్ధమైన జీవిన విధానమును చూసినచో ఇలాంటి కథలకు, గాధలకు ఎలాంటి అవకాశం కనిపించదు. అందుకోసమే విశ్లేషకులు ఈ ఉల్లేకమును కేవలం కల్పితముగా, అసత్యమైనదని పేర్కొనడం జరిగింది. ఉదా॥ అల్లామా ఇబ్నే హజర్‌తమ ఫతహుల్ బారిలో, అల్లామా ఇబ్నే కసీర్ తమ విశ్లేషణలో, అల్లామ జర్కాని తమ షరహ్ మవాహిబ్‌లో ఈ కథనాన్ని అసత్యమైనదిగా పేర్కొనడం జరిగింది. ఈ కథనాన్ని ప్రస్తావించడాన్ని సత్యానికి సిగ్గుచెటుగా కూడ పేర్కొనడం జరిగింది. ఈ విధముగానే ఇతర విశ్లేషకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. కావున కేవలం విశ్లేషకులే కాకుండా ఈర్ష్య అసూయలతో అంధులుకాని ఏ వ్యక్తి కూడ కొందరు మూర్ఖులు ఇచ్చినట్లుగా పవిత్ర ఖుర్ఆన్ మరియు అహదీస్‌ల అధారముగా సేకరించి పేర్కొన్నటు వంటి హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) గారి ప్రస్తావనపై అర్థం పర్థం లేని కథనాలకు ప్రాధాన్యత ఇవ్వరు. వారు కావాలని కల్పితాలను సృష్టించారు, కొందరు ముసల్మానులు వెనుక ముందు ఆలోచించకుండా ఎలాంటి పరిశోధనలు చేయకుండా అన్నింటిని జమా చేసి ఒక గ్రంథరూపాన్ని ఇచ్చారు. ఈర్ష్య ద్వేషాలను కల్గి ఉన్నటువంటి ముస్లిమేతరులు కొందరు ఆ కథనాలను ధార్మిక కోపంతో తమ పుస్తకాలలో లిఖించడం జరిగింది.

ఈ నిరాధార కథణము గురించి గుర్తుంచుకోవలసిన ఒక ముఖ్య విషయమును హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు సీరత్ ఖాతమున్న బియ్యీన్‌లో ఇలా వ్రాసినారు. అనగా ఇస్లామీ చరిత్రలోని ఆయా కాలములో మదీనా దాంబికులు పూర్తి ఉత్సాహవంతులుగా వుండిరి. అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ నాయకత్వములో ఒక ప్రణాళిక ప్రకారము ఇస్లాం, ఇస్లాం వ్యవస్థాపకులను అపనిందకు గురి చేయుటకు మోసము జరుగు చుండెను. ఇందుకు అసత్య, అబద్ధమైన కథనములు సృష్టించుకొని వాటిని రహస్యముగా వ్యాపింపజేసే పద్ధతిని వారు అవలంభించే వారు. లేదా వాస్తవాన్ని మార్పులు చేర్పులు చేస్తూ కల్పితాలు జోడిస్తూ వ్యాపింప జేసేవారు. వాటికి వంద అబద్దాలు సృష్టించి వాటిని కూడ వ్యాపింప జేసేవారు. కావున అల్ అహజాబ్ అధ్యాయములో ఎక్కడైతే హ్రజత్ జైనబ్ (రజి) వివాహ ప్రస్తావన చేయబడిందో అక్కడే మదీనా నగరపు దాంబికుల గురించి కూడ ప్రస్తావించడం జరిగింది. వారి దుష్కార్యములను గూర్చి తెల్పుచూ అల్లాహు తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెలిపెను. “ల ఇన్‌లం యన్‌తహి ల్ మునాఫికూన వల్లజీన ఫి ఖులూబిహిం మరజున్ వల్ ముర్జిఫూన ఫిల్ మదీనతి ల నుగ్రియన్నక బిహిం సుమ్మ లా యుజావిరూనక ఫీహా ఇల్లా కలీల” (అహ్జాబ్ :61) అనగా ఒకవేళ దాంభికులు మరియు కల్మషహృదయాలు గల వారు మదీనాలో అసత్య కథనాలు, ఆరోపణలు చేయువారు తమ కార్య కలాపాల నుండి వెనుదిరుగ

కున్నచో ఓ ప్రవక్తా! వారిని శిక్షించే అనుమతి నీకు గలదు. ఫలితముగా వారిలో కొందరే మదీనాలో ఉండెదరు. ఈ సూక్తిలో పై కథనము పూర్తిగా అసత్యమైనదనే స్పష్టమైన విషయమును తెలపడం జరిగింది. అలా తదుపరి సూక్తులను పఠించినచో సుమారు ఇదే కాలములో హ్రజత్ ఆయిషా రజినకు వ్యతిరేకంగా ఆరోపణలు చేయు భయంకరమైన సంఘటన సంభవించినట్లు మనకు అర్థమవుతుంది. అబ్దుల్లాహ్ బిన్ ఉబై, అతని దుష్ట అనుచరులు ఈ సంఘటనను ఎన్నో రకాలుగా కథలు కథలుగా ఎంతగా వ్యాపింప జేసిరనగా ముస్లిములకు మనశ్శాంతి లేకుండా పోయెను. బలహీన స్వభావికులైన అమాయక ముస్లిములు కూడ వారీ అపవిత్ర కుట్రకు బలైరి. సారాంశమేమనగా ఆ కాలం దాంబికులకు ప్రత్యేక పలుకుబడనీ కాలమది. అసత్య, అపవిత్ర కథనములు అల్లి ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులను అపనిందకు గురిచేయుట వారు ఎన్నుకున్న పద్ధతి. ఈ వార్తలను ఎంత తెలివితో ప్రచారము చేసేవారనగా కొన్ని సందర్భాలలో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి ప్రధాన అనుచరులకు వాస్తవము తెలియనందున వాటిని ఖండించుటకు అవాకాశము లభించేది కాదు. కనుక లోలోపలే విషము వ్యాపించేది. ఇలాంటి పరిస్థితులలో తరువాత కాలంలో ఇస్లాంను స్వీకరించిన నూతన ముస్లిములు వారి కథనాలను వాస్తవాలుగా భావించి ఎలాంటి పరిశీలన చేయకుండా తమ గ్రంథాలలో జమా చేయడం ప్రారంభించారు. ఆ విధముగా ఈ కథనాలు వఖ్ది వంటి వారి చేతికి చిక్కాయి. అలా ముసల్మానులలో కూడ వ్యాపించ సాగాయి. కాని సహి అహదీస్‌లలో వాటి అనావాళ్ళు కూడ ఎక్కడ లభించవు. విశ్లేషకులు పరిశీలకులు కూడ వాటిని స్వీకరించలేదు.

హ్రజత్ జైనబ్ బిన్తె హజష్ విషయంలో ఎంతో వివేకవంతుడిగా భావవించబడే సర్ విలియం ముయూర్ కూడ వఖ్ది వంటివారి ఈ కల్పిత కథనాలను స్వీకరించడమే గాకుండా మనస్సుకు బాధ కల్గించే విమర్శను కూడ చేసినాడు. అతడు ఒక ఆరోపణకారుడు, అతడి నుండి ఇంతకు మించి మరే విధమైన అంశాన్ని మనం ఆశించలేము. ఇలాంటి వారికి ముసల్మానుల సంకలనం లభించినచో ఎంతో ఉత్సాహంతో ఆరోపణలు చేయుటకు ముందుకు వచ్చెదరు. అతడు చేసిన ఆరోపణ ఏమిటనగా, వయసు పెరిగిన కొద్ది ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనోవాంచలు కూడ పెరుగుచుండెనని (నవూజుబిల్లాహ్) బాధాకరమైన విమర్శ సర్ విలియమ్ మియూర్ చేసినాడు. హుజూర్ (స) వివాహంలను, భార్యమణుల సంఖ్యను చూసిమియూర్ గారు మనో వాంచనలనే కారణముగా పేర్కొనిరి. (నవూజూ బిల్లాహ్) హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. నేను కూడ ఒక చరిత్ర కారుడిగా ఎలాంటి ధార్మిక తారతమ్యాలను పరిగణలోకి తీసుకోకుండా ప్రస్తావించునదేమనగా ఒకవేళ చారిత్రాత్మక అంశాలను వక్రీకరించినచో వాటిని అన్యాయపు దోరణి నుండి కాపాడుటకు నేను ఎల్లప్పుడు వారికి వ్యతిరేకముగా పోరాడుతనే ఉంటాను. ధార్మిక ఉద్వేగానికి లోనవకుండా, ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవ మర్యాదలను దృష్టియందుంచుకొని నేను ఒక్కడినే కాకుండా స్వశ్చమైన ముసల్మానులు, స్వశ్చమైన విశ్వాసులు ఆం ంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు తమ ప్రాణాలను అర్పించుటకు సిద్ధమవుతుంటారు. కావున అవగాహనలు, ఆధారాలు కూడ వారి ప్రస్తావనను ఖండించివేస్తాయి.

హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు మరల ఇలా వ్రాసిరి. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అధిక వివాహములు చేసుకోవడం నిస్సందేహంగా ఒక చరిత్రాత్మక ఘట్టం. హ్రజత్ ఖదీజా తప్ప మిగతా వివాహములన్నియు వారు వృద్ధాప్యములో చేసుకున్నారనే విషయము కూడ చరిత్ర ద్వారా ఋజువైన విషయము. కాని ఎలాంటి ఆధారాలను చూపుకుండా కేవలం శారీరక కోరికలకు తీర్చుకోవడానికే వారు (స) ఇన్ని వివాహాలు చేసుకున్నారని నిర్ధారించుట ఒక చరిత్రకారునికి తగదు, ఒక సత్యవంతుడైన వ్యక్తికి కూడ సరితూగదు. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం 25 సంవత్సరముల వయసులో 40 సంవత్సరముల పెద్ద వయస్కురాలైన మహిళ వింతతువును వివాహము చేసుకున్న విషయము మియూర్ గారికి తెలియనిది కాదు. అనంతరం 25 సంవత్సరముల వరకు ఈ బంధమును ఎంత చక్కగా, నమ్మకముగా నిర్వర్తించినారనగా ఇందుకు మరో ఉదాహరణ లభించదు. పైగా వివాహంనతరం 25 సంవత్సరాల వరకు ఒకే భార్యతో జీవితంను గడపడం జరిగింది. ఆ 25 సంవత్సరాల తరువాత కూడ అనుకోకుండా మొదటి భార్య మరణాంతరం మరొక వివాహం చేసుకోవలసి వచ్చినచో అప్పుడు కూడ వారు(స) పెద్ద వయస్కురాలైన హ్రజత్ సౌదా(రజి)నే వివాహం చేసుకున్నారు గాని ఏ నిండు యవ్వనపు యువతిని చేసుకోలేదు. అన్నింటిని మించి 25 సంవత్సరల యుక్తవయస్సు నుండి మరో 25 సంవత్సరముల వరకు మనోవాంచలు అధికముగా ఉండే కాలంలో వారికి ఎన్నడు కూడ రెండవ వివాహం చేసుకోవాలనే ఆలోచనయే కలుగలేదు. మక్కా ప్రజలు వారి ప్రచార కార్యక్రమాలతో విసుగు చెంది హుజూర్(స) తమ ధర్మమమును నాశనం చేస్తున్నారనే ఆలోచనతో అత్బ బిన్ రఫీఅ నాయకత్వములో ఒక బృందమును పంపిన విషయము మియూర్ గారికి తెలియదంటే నమ్మశక్యం కాదు. ఆ బృందము వారి సల్లంను మీరు ప్రచారమును నిలిపివేయండి అని వేడుకొనుచు, హుజూర్ (స)కు ధనము, నాయకత్వము ఆశ చూపడంతో పాటు మీరు మా ధర్మమును నిందించడం మానుకొని తమ ఈ క్రొత్త ధర్మమును ప్రచారం చేయకుండా వుండుటకు ఒక అందమైన స్త్రీని వివాహము చేసుకోదలచినచో మేము మీరు ఇష్టపడిన అమ్మాయితో మీ వివాహము జరిపించుటకు సిద్ధముగా ఉన్నాము అని విన్నవించుకొనిరి. అప్పుడు వారి వయసు కూడ ఎక్కువేమి లేకుండెను. శారీరకంగా కూడ హుజూర్ (స) అప్పుడు తరువాత కాలం కంటే బలంగా వుండిరనే విషయములో కూడ సందేహం లేదు. కాని ఆ బృంధానికి వారిచ్చిన సమాధానము కూడ చరిత్రలో ఒక తెరిచిన అధ్యాయము. దానిని మరల గుర్తుచేయవలసిన అవసరం లేదు. 40 సంవత్సరముల వరకు అనగా వారు ప్రవక్తగా ప్రకటించుకొనక ముందు వరకు వారిని సత్ప్రవర్తనలు గల వ్యక్తిగా భావించేవారనే ఈ చరిత్రాత్మక సంఘటన కూడ మియూర్ గారికి తెలియనిది కాదు. ఇవన్ని సాక్ష్యములున్నను 55 సంవత్సరముల తర్వాత ఒక వైపు వారి శారీరక శక్తులు బలహీనమగుచుండగా మరో వైపు వారి పనులు, బాధ్యతలు ఎన్నో రెట్లు పెరిగిన కాలములో వారు ప్రపంచ ఐశ్వర్యములో మునిగిపోయారని వ్రాయుట నిశ్చయముగా అసూయతో కూడిన అభిప్రాయమే. నిస్సేందేహంగా ఈర్శ్యతో నిండిన అభిప్రాయమిది. అనడానికి ఎవరైన ఏమైన అంటూఉంటారు. వారి వ్రాతలను, వారి మాటలను అడ్డుకునే శక్తి సామర్థ్యాలు సహజముగా ఎవరికి ఉండవు. కాని ఒక వివేక వంతుడు ఇతరుల వివేకములు ఆమోదించని ఇలాంటి మాటలు మాట్లాడకూడదు. మియూర్ గారు మరియు వారిలాంటి వారు తమ కన్నులపై ఉన్నటు వంటి అసూయ అనే పరదాను తీసివేసి చూసినచో వారికి వాస్తవం అర్ధమవుతుంది. హుజూర్ (స) వృద్ధాప్య దశకు చేరుకుంటున్న సమయంలో చేసుకున్న వివాహంలన్నియు శారీరక కోరికల కోసం చేసుకున్నవి కావని, అందుకు ఇతర బలమైన కారణాలు గలవని అర్థం చేసుకుంటారు. వారు తమ యవ్వనమును ఎటువంటి స్థితిలో గడిపినారనగా వారి బంధుమిత్రులే కాక ఇతరులు కూడ వారిని సత్యవంతుడని సంబోధించేవారు. ఇది కూడ ఒక చారిత్రక నిదర్శనము.

మరల హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఇట్లు వ్రాసిరి. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వివాహంలు చేసుకున్న సమయంను చూసినచో ఆ సమయంలో హుజూర్ (స)పై ప్రవక్తృత్వ బాధ్యతలు అధికముగా ఉండేవి. ఆ కాలంలో వారు వారి అసంఖ్యాక బాధ్యతలను నెరవేర్చు విషయంలోనే పూర్తిగా లీనమైపోయేవారు. కావున న్యాయబద్దులైన ప్రతి వ్యక్తికి, సత్య స్వభావం గల మానవులందరు ఈ దృశ్యంను తిలకించిన తరువాత హుజూర్ (స) తమ ప్రవక్తృత్వ బాధ్యతలను నిర్వర్తించుటకే వివాహములు చేసుకున్నారని గ్రహించెదరు. హుజూర్ (స) ఆ వివాహము లన్నింటిని తమ శారీరక, మానసిక కోరికలన్నింటిని అంతం చేసుకొని కేవలం ప్రచారం మరియు శిక్షణ కార్యక్రమాల కొరకే వివాహం చేసుకోవడం జరిగింది. ఈ వాస్తవాన్ని చరిత్ర కారులు, పాఠకులు కూడ గ్రహించెదరు. ఈ విషయాన్ని నేను చదువుచున్నప్పుడు నాకొక ఆధ్యాత్మిక ఆనందం కలుగుతుంది. కాని ఒక చెడ్డ వ్యక్తి ఇతరుల పనులలో కూడ చెడునే అన్వేషించును. తన చెడు సంకల్పం వలన ఇతరులలో ఉన్నటువంటి సత్కార్యములను కూడ సరిగా గుర్తించలేక పోవును. కాని ఒక సద్గుణవంతుడు ఒకే పనిని ఒక మంచి వ్యక్తి సదుద్దేశంతో చేయగా, ఒక

చెడు వ్యక్తి ఆ పనినే దురుద్దేశంతో చేయునని, చేస్తాడని గ్రహించును.

అదే విధముగా ఇక్కడ తెలుసుకోవలసిన మరొక విషయమేమనగా స్త్రీ, పురుషులు కేవలం తమ శారీరక సుఖాలను తీర్చుకోవడమే వివాహ ఉద్దేశం కాదని, సంతాన సాఫల్యంతో పాటు ఇతర పవిత్ర ఉద్దేశాలను కాపాడడం కోసం మాత్రమే వివాహం చేసుకోవాలని ఇస్లాం ధర్మము సూచిస్తుంది. కావున ఒక వ్యక్తి జీవితపు ప్రతీ క్షణం, ప్రతీ కదలిక నిస్వార్థతకు , పవిత్రతకు చిహ్నామైనప్పుడు అటువంటి వ్యక్తి వివాహాలను ఒక చెడు వ్యక్తి తన దురుద్దేశంతో చేడు కోణంలో చూపదానికి ప్రయత్నించినచో ఆ పుణ్యాత్ముడికి ఎలాంటి నష్టం వాటిల్లదు. కాని ఇలాంటి కోణాన్ని చూపించే వారి మరియు అభిప్రాయాన్ని వెల్లడించేవారి మనస్థత్వాన్ని తప్పకుండా బయట పెట్టును. మిర్జా బషీర్ అహ్మద్ (రజి) గారు మరల ఇలా వ్రాసిరి. ఈ ఆరోపణలకు సమాధానముగా నేను వల్లాహు ముస్తఆను అలా మా తసిఫూన్ అని అనడం కన్న మరేమి అనలేను. మీరు ప్రస్తావించే విషయంలో కేవలం అల్లాహ్‌తోనే సహాయం కోరడం జరుగుతుంది.

(సీరత్ ఖాతమున్నబీయ్యాన్ పుట 549-555, మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) వివాహ ఉద్దేశంను గూర్చి తమ ఒక నిఖా ప్రసంగంలో ఈ విధముగా తెల్పిరి. ఆ విషయాన్ని కూడ నేను మీ ముందు చదువి వినిపిస్తాను.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజి ఇట్లనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అత్తమ్మ కూతురు వివాహమును జైద్‌తో చేయించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్తిఖార చేయలేదు కావచ్చును అని,దుఆ చేయలేదు అని, దేవున్ని సహాయం కోరలేదని, దేవునిపై నమ్మకంను కల్గి ఉండకపోవచ్చునని మనం అనలేము. ఇవన్నియు రసూలే కరీం నిశ్చయముగా చేసి ఉండవచ్చును. హుజూర్ (స) ఇస్తిఖార చేసి ఉండవచ్చును, దుఆలు కూడ చేసి ఉండవచ్చును. అయినా కూడ అల్లాహ్ తాలా హుజూర్ (స) ప్రయత్నాలను వృధా కానివ్వలేదు. మరల ఖలీఫతుల్ మసీహుస్సాని ఈ విధముగా తెల్పిరి. ఇలా జరగటానికి గల కారణమేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దత్తత తీసుకున్న కుమారుడు స్వంత కుమారుడు కాలేడని అందరికి తెల్పుటకు ఇలా చేసినాడు. అది రాజ్యాంగ బద్ధముగానైనను, సృష్టి ప్రకారముగానైనను, సంతాన పరంగా హుజూర్ (స)కు కుమారులు లేకుండెను. కాని రాజ్యాంగ బద్ధముగా ఆ దేశ చట్టము ప్రకారము హుజూర్ (స)కు ఒక కుమారుడు ఉండేను. అతడే జైద్(రజి). ప్రజలు వారిని ఇబ్నే ముహమ్మద్ అని పిలిచేవారు. హజ్రత్ జైనబ్ (రజి) వివాహంతో కేవలం కన్న కొడకే కుమారుడు అనబడుతాడు అని, ధర్మశాస్త్రము నిర్దేశించిన చట్టాలు కేవలం కన్న కొడుకే చెల్లుతాయని అల్లాహ్ తాలా ఇక్కడ తెల్చి చెప్పెను. ఈ చట్టాన్ని అమల పర్చుటకు ఉత్తమమైన మార్గం హజ్రత్ జైద్ (రజి) విడాకులు ఇచ్చిన మహిళతో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వివాహం చేసుకోవడం. అల్లాహ్ తాలా హజ్రత్ జైద్(రజి) మరియు వారి భార్య మధ్యలో ఏర్పడిన విభేధాలను దూరం చేయలేదు. అల్లాహ్ తాలా కోరుకున్నచో ఆ విభేధాలను దూరం చేసేవాడు, కాని కావాలనే దూరం చేయలేదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్తిఖార చేసిన తరువాత కూడ, దుఆలు చేసిన తరువాత కూడ, దేవుని సహాయాన్ని ఆర్జించిన కూడ, వారి ఇరువురు కలసి ఉండాలని ప్రయత్నించిన తరువాత కూడ జైద్ (రజి) తన భార్యకు విడాకులు ఇవ్వాలి అని, ఆ తరువాత ఆ మహిళ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వివాహం చేసుకోవాలని, తద్వారా దత్త పుత్రుడు కన్న పుత్రుడు కాలేడని నిరూపించాలనేది సృష్టి ధర్మముగా మారింది. ఈ వివాహం వెనుక దాగిఉన్న రహస్యంలో ఇదొక రహస్యం.

(ఖుత్బాతే మహమూద్ సంపుటి3, పుట 390-391)

తమ సేవకుల పట్ల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విధముగా నడుచుకునే వారో తెల్పుచూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) సీరత్ ఖాతమున్నబీయ్యాన్‌లో ఈ విధముగా పేర్కొన్నారు.

ప్రజలలో ఉన్నటువంటి పూర్వపు ఆలోచనలను పారద్రోలుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసలలో, స్వతంత్ర బానిసలలో తెలివైన వారిని గుర్తించి వారికి చాలా గౌరవంను ఇచ్చేవారు, తద్వారా ఇతరులతో కూడ వారి వారి బానిసలకు గౌరవం దక్కేటట్లు చూసేవారు. ఈ క్రమంలోనే హుజూర్ (స) తమ స్వతంత్ర బానిసైన హజ్రత్ జైద్ బిన్ హార్స(రజి) మరియు వారి కుమారుడైన హజ్రత్ ఉసామ బిన్ జైద్ (రజి)లను ఎన్నో యుద్ధాలలో సైన్యాధిపతులుగా నియమించిరి. ఆపై గొప్ప గొప్ప అనుచరులను, సలహాదారులను వారి సైన్యంలో చేర్చిరి. కొందరు అవివేకులు తమ పూర్వపు ఆలోచనలు, సాంప్రదాయముల వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ విధానంపై అభ్యంతరం వ్యక్తం చేసినప్పుడు హుజూర్ (స) వారికి ఇలా సమాధానమిచ్చేవారు. మీరు ఉసామ బిన్ జైద్‌ను మీ సైన్యాధిపతిగా నియమించడం వలన అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు, గతంలో వీరి తండ్రి హజ్రత్ జైద్ బిన్ హార్స (రజి) విషయంలో కూడ ఈ విధముగానే వ్యవహరించారు. కాని అల్లాహ్ ప్రమాణం!ఏ విధముగానైతే జైద్ సైన్యాధిపతికి అర్హుడో, ఏ విధముగా నా ప్రియమైన వారిలో ఒకరో అదే విధముగా ఉసామ కూడ సైన్యాధిపతికి అర్హుడు, నా ప్రియమైన వారిలో ఒకరు.

ప్రవక్తగారి ఈ ఉపదేశం ముందు ఇస్లాం చూపించు సమన్యాయమును అనుసరించు అనుచరులందరు తమ తలలను వంచినారు. అంతేగాకా ఇస్లాం ధర్మములో ఒక వ్యక్తి అభ్యున్నతికి అతడు బానిసయా? లేదా స్వతంత్రుడా? లేదా మరేదేని చిన్న జాతి వాడా? అనే విషయం అడ్డుతగలదని వారు అర్థం చేసుకున్నారు. అసలు అర్హత స్వీయ దైవభీతి, స్వీయ సామర్థ్యములపైనే ఆధారపడి యున్నవని గ్రహించారు.

(సీరత్ ఖాతమున్నబీయ్యాన్ పుట 683)

అలాంటప్పుడు హుజూర్ (స) తమ మేనత్త కుతురైన హజ్రత్ జైనబ్ బిన్త్ హజష్ వివాహం హజ్రత్ జైద్(రజి) చేయుటలో ఆశ్చర్య పోవలసిన అవసరమే లేదు. అన్నింటికన్న ఆశ్చర్యకరమైన మరో విషయ మేమనగా పవిత్ర ఖుర్ఆన్‌లో అనుచరులందరిలో కేవలం జైద్ (రజి) నామమే ప్రస్తావించడం జరిగింది.

(సీరత్ ఖాతమున్నబీయ్యాన్ పుట 398-399)

ఇస్లామీ విధానంలో బానిసలకు స్వతంత్ర కల్పించు విషయమును గూర్చి తెల్పుచూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) సీరత్ ఖాతమున్నబీయ్యాన్‌లో ఈ విధముగా పేర్కొన్నారు. " ఇస్లామీయ విధానంలో స్వతంత్రము పొందు బానిసలలో అధికులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన వారిగా మనకు కనిపిస్తుంది. వారిలో అనేకులు ముసల్మానులకు నాయకులుగా వ్యవహరించిన విషయం కూడ మనకు కనిపిస్తుంది. ... అనుచరులలో హజ్రత్ జైద్ బిన్ హార్స (రజి) ఒక స్వతంత్ర బానిస. కాని వారు తమలో ఎన్ని సామర్థ్యాలను కల్పించుకున్నారనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అనేక యుద్ధాలలో సైన్యాధిపతిగా నియమించిరి. గొప్ప గొప్ప అనుచరులు చివరికి ఖాలిద్ బిన్ వలీద్ వంటి విజయవంతమైన నాయకులు కూడ వారి సైన్యంలోనే సైనికులుగా పాల్గొన్నారు.

(సీరత్ ఖాతమున్నబీయ్యాన్ పుట 403)

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

| ఇమామ్ వాఖ్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

హజ్రత్ జైద్ (రజి)బదర్, ఉహద్, ఖందక్, హుదేబియా, ఖైబర్ యుద్ధములలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హజ్రత్ జైద్ (రజి) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిపుణులైన విల్లుకారులలో ఒకరుగా పరిగణింపబడేవారు. సీరత్ హల్బియా ప్రకారం హిజ్రి 5వ సంత్సరము షహ్బాన్ మాసంలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరీసీ (బనూముస్తలక్) యుద్ధము కొరకు బయలు దేరినప్పుడు హజ్రత్ జైద్‌ను మదీనాకు అమీర్‌గా నియమించిరి. హజ్రత్ సల్మా బిన్ వఖూ (రజి) ఈ విధముగా ఉల్లేఖించిరి. నేను ఆం హజ్రత్ సల్లాహు అలైహి వసల్లంతో కలసి 7 యుద్ధాలలో పాల్గొన్నాను. అదే విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జైద్ బిన్ హార్స (రజి) నాయకత్వంలో పంపిన 9 ఇతర యుద్ధాలలో కూడ పాల్గొన్నాను. హజ్రత్ ఆయిషా (రజి) ఇలా ఉల్లేకించిరి. హుజూర్ (స) హజ్రత్ జైద్ బిన్ హార్స (రజి)ను ఎప్పుడు యుద్ధానికి పంపినా కూడ వారిని నాయకుడిగా నియమించి పంపేవారు. హజ్రత్ ఆయిషా(రజి) మరల ఇలా ఉల్లేఖించిరి. ఒకవేళ హుజూర్ (స) తరువాత జైద్ (రజి) ఉన్నచో హుజూర్ (స) వారినే నాయకులుగా నియమించే వారు.

(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 33, జైద్ బిన్ హార్స (రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990) (సీరత్ హల్బియా సంపుటి 2, పుట 377-378, బాబ్ బని ముస్తలిక్ యుద్ధం ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో సఫ్వాన్ యుద్ధమును గూర్చి ఇలా తెల్పిరి. దానినే మొదటి బదర్ యుద్ధము అని కూడ అంటారు. ఈ యుద్ధము జమాదిఉల్ ఆఖిర్ హిజ్రి 2వ సంవత్సరమున జరిగింది. ఈ యుద్ధమును గూర్చి తెల్పుచూ ఇట్లు వ్రాసిరి. అషీరా యుద్ధము తర్వాత ఇంకా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చి పది రోజులు కూడ గడవ లేదు. ఒక మక్కా నాయకుడు కరజ్ బిన్ జాబిర్ ఫహ్రీ ఖురైషీల ఒక సైన్యమును తీసుకొని అతి తెలివిగా మదీనాకు కేవలం మూడు మైళ్ల దూరాన వున్న పశువుల కంచెపై దాడి చేసి ముస్లిముల ఒంటెలను దోచుకొని పోయెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ విషయము తెలియగా వారు వెంటనే జైద్ బిన్ హార్సను మదీనాకు అమీర్ గా నియమించి వలసదారుల ఒక బృందమును తమతో తీసుకెళ్లి అతణ్ణి వెంబడించిరి. బదర్ సమీపములో గల సఫ్వాన్ ప్రాంతము వరకు అతణ్ణి వెంబడించినను అతడు తప్పించుకొని పోయెను. ఈ యుద్ధమునే మొదటి బదర్ యుద్ధము అని అంటారు.

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 330)

ఈ ఘటనను గూర్చి గతంలో కూడ ప్రస్తావించడం జరిగింది. కొందరికి తెలియకపోవచ్చును. కావున ఆషీరా యుద్ధ ప్రయాణంను గూర్చి సంక్షిప్తముగా తెల్పుతాను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఖురైష్‌ల దుశ్చర్యలు, ఎత్తుగడలను గూర్చి తెలియగానే హుజూర్ (స) కొంత మంది అనుచరులతో కూడ సముద్రపు అంచునుండి ఉషైర ప్రాంతమునకు చేరుకొనిరి. అక్కడ ఖురైష్‌లతో ప్రత్యక్షముగా యుద్ధము జరుగకున్నను అక్కడ ఉన్నటువంటి బనూ మద్దెజిలా వర్గీయులతో కొన్ని నిబంధనల మేరకు ఒక శాంతియుత ఒప్పందము జరిగింది. ఆ తరువాత హుజూర్ (స) అక్కడి నుండి మదీనాకు తిరిగి వచ్చిరి. ఉషైర అనేది సముద్రపు అంచున గల ఒక ప్రాంతముపేరు. అక్కడ అవిశ్వాసులు ఏకమవుచున్నట్లు హుజూర్ (స)కు సమాచారం అందినది. బహుశ సైన్యంను సిద్ధం చేయుచున్నారని తెలిసింది. కావున మదీనా నుండి బయటికి వెళ్ళి అక్కడే యుద్ధం చేయాలనే సంకల్పంతో హుజూర్ (స) అక్కడికి చేరుకున్నారు. కాని అక్కడ ఎలాంటి యుద్ధం జరగలేదు. ఆ ప్రయాణం ద్వారా జరిగిన ప్రయోజనమేమనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక తెగవారితో శాంతియుత ఒప్పందమును ఏర్పర్చు కున్నారు. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 329)


ఘజ్వా మరియు సరియాల గూర్చి కూడ వివరముగా తెలియ పర్చెదను. వీటిని గూర్చి కొందరికి తెలియదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా పాల్గొనిన యుద్ధమును ఘజ్వా అంటారు, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా పాల్గొనని యుద్ధములను సిరియా లేదా బఅస్ అని పిలుస్తారు. ఘజ్వా మరియు సిరియా విషయంలో తెలియజేయు మరొక విషయమేమనగా ఖడ్గాలతో యుద్ధం చేస్తేనే దానిని యుద్ధము అంటారని కాదు. యుద్ధ సంకల్పంతో బయలుదేరు ప్రతీ ప్రయాణాన్ని ఆ ప్రయాణంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పాల్గొన్నచో దానిని ఘజ్వాగా పిలుస్తారు. హుజూర్ (స) యుద్ధం చేయుటకు త్వరపడకున్నను తరువాత పరిస్థితుల వలన యుద్ధం చేయవలసి వచ్చేది. అదే విధముగా సరియా కూడ. కావున ప్రతి ఘజ్వాలో, ప్రతీ సరియాలో ఖడ్గాలతో తప్పకుండా యుద్ధాలు చేయాలని నిబంధన ఎక్కడ లేదు. అదే విధముగా అషీరా యుద్ధ ప్రయాణంలో కూడ ఎక్కడ యుద్ధం జరగలేదు. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 327)

బదర్ యుద్ధము ముగిసిన తర్వాత బదర్ నుండి తిరుగు ప్రయాణమయ్యే ముందు మదీనా వాసులకు విజయ శుభవార్త అందించాలని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం జైద్ బిన్ హార్సను పంపించిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేరుకోక ముందే వారు మదీనాకు చేరుకొని ఈ విజయ శుభవార్త అందించిరి. ఈ గొప్ప యుద్ధములో పాల్గొనక పుణ్యము పొందనందున గల దుఖము కలిగిన వారికి ఈ శుభవార్త వలన కొంత ఉపశమనం కలిగించెను. మదీనా ముస్లిములకు సాధారణంగా, రుఖయ్య బిన్తె రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణము వలన హజ్రత్ ఉస్మాన్‌కు ప్రత్యేకంగా వున్న దుఖము కూడ దూరమయ్యెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆమెను అనారోగ్యము వలన వదిలి బదర్ యుద్ధము కొరకు వెళ్లిపోయిరి. కనుక హజ్రత్ ఉస్మాన్ కూడ యుద్ధములో పాల్గొనలేక పోయిరి.

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 367).

హజ్రత్ జైద్ బిన్ హార్స నాయకత్వములో మూడవ హిజ్రి సంవత్సరములో ఒక సైన్యము ఖర్ద ప్రాంతము వైపు పంపబడెను. దీనిని ప్రస్తావించుచు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి.

బనూ సులైమ్, బనూఘత్ఫాన్ దాడుల నుండి కొంత తీరిక లభించినప్పుడు మరో ప్రమాదము నుండి తప్పించుకొనుటకు ముస్లిములు మదీనా నుండి వెళ్లవలసి వచ్చెను. ఖురైష్‌లు సాధారణముగా వారు దక్షిణం వైపు ప్రాంతాలలో చేయు వ్యాపారం కొరకు హిజాజ్ సముద్ర మార్గపు అంచు నుండి సిరియాకు వెళ్ళేవారు. కాని వారు ఆ మార్గమును వదిలి పెట్టిన విషయం తెలిసింది. అందుకు కారణం ఆ ప్రాంతములో ఉన్నటు వంటి తెగలవారు ముసల్మానుల మిత్రపక్షకులుగా మారిపోయారు. కావున ఖురైష్‌లు ఏవైన అల్లరి పనులు చేయాలంటే అవకాశం లభించేది కాదు. అలాంటి పరిస్థితులలో సముద్రపు అంచునుండి ప్రయాణించడంను స్వయముగా ఖురైష్‌లే ఆపదగా భావించేవారు. మొత్తానికి ఖురైష్‌లు ఆ






మార్గమును వీడి నజ్ది మార్గమున ఇరాక్ వైపు వెళ్ళుచున్నారని తెలిసింది. ఆ మార్గములో ఉన్నటు వంటి తెగలవారు ఖురైష్‌లకు మిత్రులు, ముసల్మానులకు బద్ధ శత్రువులు. వారు గతంలో ప్రయాణించే మార్గంలో ఉన్న తెగలతో ముసల్మానులు ఒప్పందం చేసుకున్నారు. ఇప్పుడు ఖురైష్‌లు ఎంచుకున్న మార్గంలో ఉన్న తెగలతో ఖురైష్‌లు ఒప్పందం చేసుకున్నారు. ఆ మార్గములో ఉన్నటువంటి ప్రజలు, తెగలు ముసల్మానులకు బద్ధ శత్రువులుగా ఉండేవారు. అనగా సులైమ్ ఘత్ఫాన్ తెగల వారు. జమాదియుల్ ఆఖర్ నెల చివరలో మక్కా ఖురైష్‌ల ఒక వ్యాపార బృందము నజ్దీ మార్గము నుండి వస్తున్నదని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిసినది. ఖురైష్‌లు సముద్రపు అంచు నుండి ప్రయాణించినను ముసల్మానులకు ఆపదయే వచ్చును. అదే విధముగా నజ్ది మార్గమున ప్రయాణించడం ఇంకా పెద్ద ఆపదగా మారెను. ఎందుకనగా ఆ మార్గములో ఖురైష్‌ల పక్షములుండేవి. వారు కూడ ఖురైష్‌ల వలె ముస్లిముల ప్రాణ శత్రువులుగా యుండిరి. వారితో ఖురైషీలు సునాయసంగా మదీనాపై దాడి చేయగలరు. కావున ఖురైష్‌లను బలనహీపరచుటకు, వారిని సంధికి ఆకర్షించుటకు ఆయా మార్గములలో వారి బృందములను నివారించవలసిన అవసరముండెను. కనుక ఈ వార్త తెలియగానే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తను స్వేచ్ఛనిచ్చిన బానిస జైద్ బిన్ హార్స నాయకత్వములో తమ అనుచరుల ఒక సైన్యమును పంపిరి.

ఖురైష్‌ల ఈ వ్యాపార బృందములో అబూసుఫ్యాన్ బిన్ హరబ్, సఫ్వాన్ బిన్ ఉమయ్యహ్ లాంటి నాయకులు కూడ యుండిరి. జైద్ అతి తెలివి, వివేకముతో తమ కర్తవ్యమును నిర్వర్తించిరి. నజద్‌లోని ఖర్ద ప్రాంతములో ఆయా ఇస్లాం శత్రువులను పట్టుకొనిరి. అకస్మాత్తుగా జరిగిన దాడి వలన భయపడి ఖురైష్ ప్రజలు తమ ధనమును అక్కడే వదిలి పారిపోయిరి. జైద్ బిన్ హార్స వారి అనుచరులు ఈ అధిక యుద్ధ ధనమును తీసుకొని విజయవంతంగా, సఫలంగా తిరిగి మదీనాకు వచ్చిరి. కొందరు చరిత్రకారులు తెల్పు విషయమేమనగా, ఆ వ్యాపార బృంధానికి ఫరాత్ అనే పేరుగల వ్యక్తి మార్గదర్శకం చేయుచున్నాడు. అతడు ముసల్మానుల చేతిలో బంధించబడ్డాడు, తరువాత ముసల్మానుడిగా మారినందున వదిలి వేయబడ్డాడు. కాని ఇతర కథనాల ద్వారా మాత్రం అతడు ముసల్మానుల కొరకు అన్యారాధుల తరుపున నియమించబడిన గూఢచారి అని గలదు. ఆ తరువాత కాలంలో ఇస్లాంను స్వీకరించి మదీనాకు ప్రస్తానం చేసివచ్చెను.

(సీరత్ ఖాతమున్నబీయీయయన్ పుట 465-466)

హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. హజ్రత్ జైద్ బిన్ హార్స (రజి) ఒక యుద్ధము నుండి మదీనాకు తిరిగి వచ్చిరి. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా గృహములో ఉన్నారు. హజ్రత్ జైద్ (రజి) వచ్చి మా తలుపులను కొట్టెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి స్వాగతం పలికిరి. వారిని ఆలింగనం చేసుకొనిరి. ఆ తరువాత వారిని ముద్దాడిరి. (సునన్ తిర్మిజి, అబువాబుల్ ఇస్తఅజాన్, ... హదీస్ 2732).

హిజ్రి 5వ సంవత్సరము షహ్‌బాన్ మాసంలో బనూ ముస్తలిక్‌వైపు యుద్ధము కొరకు సిద్ధము కావలెనని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలను ప్రోత్సహించిరి. కొన్ని కథనాల ప్రకారం ఆ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జైద్ బిన్ హార్స (రజి)ను మదీనాకు అమీర్‌గా నియమించిరి.

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 558)

ఖందఖ్ యుద్ధము రోజున కూడ వలసవాదుల పతాకము హజ్రత్ జైద్ బిన్ హార్స(రజి) చేతిలోనే ఉండెను. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 2, పుట 51)

ఈ ప్రస్తావన వచ్చే జుమాలో కూడ కొనసాగును.

ఇప్పుడు నేనొక దుఖకరమైన సంఘటన తెలుపదలచితిని. ముబారక్ అహ్మద్ సిద్దీఖి గారి కుమార్తె అయిన అజీజ ముర్యమ్ సల్మాన్ గుల్ 17 జూన్ తేదీన 25 సంవత్సరముల వయసులో మృతి చెందెను. اناللہواناالیہراجعون కొద్ది రోజుల క్రితమే ఆమె అనారోగ్యము గురించి తెలిసెను. ఆసుపత్రిలో చేర్చబడెను. కాని అల్లాహ్ తఆలా నిర్ణయము విజయము పొంది, ఆమె బ్రతక లేక పోయెను. అమ్మాయి చాలా మంచి స్వభావికురాలు, అందరితో కలిసి మెలిసి వుండేదని తెలిసినవారందరు చెప్తున్నారు. నమాజులను క్రమం త్పకుండా సలిపేది. ప్రజా సేవలలో చురుగ్గా పాల్గొనేవారు. ఖిలాఫత్ పట్ల ఎంతో ప్రేమ కలిగి వుండేవారు. మృతురాలి వెనుక తల్లిదండ్రులు, భర్త, ఇద్దరు కుమార్తెలున్నారు. వారి పేర్లు నాయాబ్, జర్‌యాబ్. నాయాబ్ వయసు ఐదు సంవత్సరములు. జర్‌యాబ్ ఒకటిన్నర సంవత్సరముల వయసు. మర్యమ్ సల్మాన్ గారి తల్లి గుల్ ముబారికహ్ గారిట్లు తెలిపిరి. గత ఆరు వారములలో మూడు ఆపదలు ఎదురైనవి. ముబారక్ గారి ఒక సోదరుడు మృతి చెందిరి, అనంతరం సోదరి మృతిచెందిరి. ఇప్పుడు వారి కుమార్తె అల్లాహ్ తఆలా వద్దకు చేరిరి. అల్లాహ్ తఆలా వారికి సహనము, ఓర్పు అనుగ్రహించుగాక! మర్యమ్ సల్మాన్ గారు తమ జమాఅత్ ఐబసమ్‌లో నూతన అహ్మదీయుల కార్యదర్శిగా యుండిరి. చాలా సద్గుణములు కలిగి చిరునవ్వుతో వుండేవారు. పేదలకు క్రమం తప్పకుండా సహాయము చేసేవారు. వారి ప్రాంత సదర్ లజ్న ఇట్లు తెలిపిరి. అజీజ మర్యమ్ నూతన అహ్మదీయుల కార్యదర్శిగా చాలా చక్కగా, ఆదర్శవంతంగా పని చేసేవారు. క్రొత్తగా అహ్మదయులైన వారితో చాలా ఆప్యాయతగా కలిసేవారు. తద్వారా క్రొత్త అహ్మదీ స్త్రీలకు జమాఅత్ వ్యవస్థతో ప్రేమ అనుకోకుండానే ఏర్పడేది. ఒక క్రొత్త అహ్మదీ అన్‌దలీబ్ ఇట్లు తెలిపిరి. క్రొత్త అహ్మదీయుల ప్రతి కార్యదర్శి మర్యమ్ వలె వుండవలెను. ఎందుకనగా మొదటి సారి ఆమె మా ఇంటికి వచ్చినప్పుడు నా పిల్లల కొరకు చిన్న చిన్న కానుకలు తీసుకొని వచ్చిరి. నాకు నా సోదరి లభించినట్లు అనిపించింది. ఫోన్ లోనే కాక నేరుగా కలుస్తు ఎల్లప్పుడు సంప్రదించేవారు. స్నేహితురాళ్లతో, ప్రజలలో మాట్లాడుచుండగా తరచుగా ఖిలాఫత్ శుభముల గురించి, జమాఅత్ వ్యవస్థ గురించి మట్లాడేవారు. క్రొత్త అహ్మదీయులకు మంచి స్నేహితురాలిగా యుండేది, వారికి సహాయము చేసేది. తద్వారా జమాఅత్ కార్యక్రమాలలో పాల్గొనాలని వారికి ఆసక్తి కలిగేది. ఇంకా ఈ క్రొత్త అహ్మదీ స్త్రీ ఇట్లు తెలిపిరి. వారి శిక్షణ వల్లనే నేనిప్పుడు ఈ ప్రాంతములో జనరల్ కార్యదర్శిగా వున్నాను. ఆమె తనకు లభించే పాకెట్ మనీలో మిగిలించుకొని ప్రజా సేవా కార్యక్రమాలు చేసేవారు.

అజీజ మర్యమ్ తండ్రి ఇట్లు వ్రాసిరి. క్రమం తప్పకుండా ఖుత్బాలు వినేది. ప్రతి విషయములో ధర్మమమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చేది. మరణము కంటే ముందు మజ్లిసె శూరా సందర్భమున మృతురాలు ఐసియూలో వుండెను. నేను శూరాకు వెళ్లకుండా అనుమతి తీసుకుంటానని ఆమెకు చెప్పగా మీరు నా గురించి చింతించకండి. నా వలన జమాఅత్ కార్యక్రమాలను వీడకండి, మీరు శూరాలో పాల్గొనండి. మర్యమ్ ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనివ్వవలెనని మనకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపినారని నాకు చెప్పెను. సేంట్ జార్జెస్ లండన్ ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుచుండెను. అక్కడి నర్స్ ఇట్లనేవారు. మర్యమ్‌తో మాట్లాడుచుండగా నేనొక దూవదూతతో కలిసినట్లు అనిపించేది. సలాం చేయుటలో, ఇతరుల క్షేమము అడుగుటలో ముందుంజ వేసేవారు. ఇతరులలో మంచి విషయములను అన్వేషించేది. అనంతరం ఆయా మంచి విషయములను ప్రోత్సహించేవారు. ముఖము ఎల్లప్పుడు చిరునవ్వుతో కలకల లాడేది. అల్లాహ్ తఆలాపై అధిక నమ్మకము కలిగి అల్లాహ్ తఆలా కానుకలకు అధికంగా కృతజ్ఞత తెలిపే అమ్మాయి. అల్లాహ్ తఆలా ఆమెను కరుణించుగాక! తమ అల్లాహ్‌తో ఈ అమ్మాయి ఆశించిన దానికంటే ఎక్కువ అల్లాహ్ తఆలా ప్రేమపూర్వకంగా వ్యవరించుగాక! తన ప్రియమైన ఆశ్రయము కల్పించుగాక! ఆమె స్థాయి అంతస్థులను పెంచుగాక! ఆమె కుమార్తెలకు కూడ సదా తన రక్షణ, ఆశ్రయము అందించుగాక! ఆమె తమ కుమార్తెల కొరకు చేసిన దుఆలన్నిటిని ఆమోదించుగాక! ఆమె తల్లిదండ్రులకు కూడ సహనము, ధైర్యము ప్రసాదించుగాక! వారు కూడ అల్లాహ్ తఆలా నిర్ణయముపై మనస్ఫూర్తిగా రాజీ పడుదురుగాక! ఆమె కుమార్తెలను ఆదర్శవంతంగా పెంచుదురుగాక! వారికి సహకరింతురుగాక! ఆమె భర్త కూడ పిల్లలకు తల్లి, తండ్రి ఇరు ప్రేమలను పంచిపెట్టుదురు గాక! అల్లాహ్ తఆలా స్థాయి అంతస్థులను పెంచుగాక!

(2వ పేజీ తరువాత) హదీసులోని భవిష్యవాణి పూర్తయినందున ఈ ఖచ్చితమైన సంఘటన హదీసు స్వచ్ఛతకు ఒక నిదర్శనమైనది. కనుక సందేహమున ఏర్పడిన విమర్శకు ఎలాంటి స్థానము లేదని సూచించబడెను. అనగా భవిష్యవాణి పూర్తయి అదొక సత్యవంతుని వాక్యమని సాక్ష్యమిచ్చుచున్నది. అతడు సత్యవంతుడు కాదు, అసత్యుడని అనుట స్పష్టమైన విషయములను తిరస్కరించుట అగును. సదా ముహద్దిసుల నియమమేనగా నమ్మకమును సందేహము రద్దు చేయలేదని అందురు. భవిష్యవాణి తన భావన ప్రకారము ఒక మహ్దీ ప్రకటితుని కాలములో పూర్తి అగుట ఎవరి నోట ఆ వాక్యములు వెలువడినవో అతడు సత్యమే పలికినాడని నమ్మకము కలిగించుచున్నది. అతని (కథకుని) వ్యవహారములో మాకు అనుమానమున్నదని అనుట ఒక సందేహమే. ఎప్పుడైనా అసత్యుడు కూడ నిజము చెప్పునా. (అనగా అసత్యుడు కూడ ఎప్పుడైనా సత్యము పలుకవచ్చునా) ఇంకా ఈ భవిష్యవాణి మరి కొన్ని విధాలుగా కూడ ఋజువైనది. హనఫీలలోని కొందరు మహానులు దీనిని వ్రాసినారు. కనుక నిరాకరించుట న్యాయము కాదు, మొండితనమగును. ఈ ఆశ్చర్యకర సమాధానములు విని ఈ హదీసు సరియైనదే అని వారు ఒప్పుకొనక తప్పలేదు. అయినను త్వరలోనే ఇమామ్ మహ్దీ ప్రభవించును, ఈ వ్యక్తి (అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం) వాగ్దత్త ఇమామ్ కాదు, అతడు వేరే, వీరి తర్వాత త్వరలో అవతరించునని వారనిరి. కాని వారి ఈ సమాధానము కూడ పసలేని, నిరాధారమని ఋజువైనది. ఎందుకనగా మరో ఇమామ్ అయినచో హదీసు భావము ప్రకారము శతాబ్దపు ఆరంభములో రావలసియుండెను. కాని శతాబ్దములోని పదిహేను సంవత్సరములు గడిచిపోయినవి. ఎటువంటి ఇమామ్ ఇంత వరకు అవతరించలేదు. ఇప్పుడు వీరి తరపున అంతిమ సమాధానమేమనగా వీరు అవిశ్వాసులు. వీరి పుస్తకములను చూడకుము. వీరితో సమావేశము కాకూడదు. వీరి మాటలు ప్రభావితము చేయును కనుక వీరి మాటలను వినకుము. కాని ఎంత గుణపాఠం పొందవలసిన విషయమిది. ఆకాశము కూడ వారికి విరుద్ధముగా మారినది, భూమి ప్రస్తుత పరిస్థితి కూడ వారికి వ్యతిరేకముగా మారెను. ఇది ఎంత అవమానము. ఒక వైపు ఆకాశము వారికి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చుచున్నది, మరో వైపు శిలువ విజయము వలన భూమి కూడ సాక్ష్యమిచ్చుచున్నది.(*జరూరతుల్ ఇమామ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 13 పుట 507-509*)

మరో చోట వారిట్లనిరి. "మా కొరకు సూర్య, చంద్ర గ్రహణ సంకేతము ప్రత్యక్ష్యమైనది. వందలాది మంది దానిని తిలకించి మా జమాఅత్‌లో ప్రవేశించినారు. ఈ సూర్య, చంద్ర గ్రహణము వలన మాకు సంతోషము కలుగగా మా వ్యతిరేకులకు అవమానము కలిగినది. మేము మహ్దీగా ప్రకటించిన తర్వాత ఈ సందర్భమున సూర్య, చంద్ర గ్రహణము సంభవించి, అరబ్ దేశములలో దాని నామ రూపాలు బహిర్గతము కాకూడదని వారు ఆశించిరని ప్రమాణము చేసి చెప్పగలరా? వారి కోరికకు విరుద్ధముగా ప్రత్యక్షమైనందుకు నిస్సందేహముగా వారి హృదయములు బాధపడి వుండవచ్చును. ఇందులో తమ అవమానమును చూడవచ్చును.

(*అన్వారుల్ ఇస్లాం, రూహానీ ఖజాయిన్ సంపుటి 9 పుట 33*)

ఇప్పుడు నేను పలు అనుచరుల సంఘటనలను ప్రస్తావింతును.

హజ్రత్ గులాం ముహమ్మద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లు తెలిపిరి. మా గ్రామములో మొదట బద్రుద్దీన్ నామము గల ఒక మౌల్వీ గారుండేవారు. నేను మౌల్వీ బద్రుద్దీన్ గారి గృహము ముందట నిలిచియుండగా పగలు సూర్య గ్రహణము సంభవించెను. సుబ్‌హానల్లాహ్ మహ్దీ గారి లక్షణములు ప్రత్యక్షమైనవి, వారి ఆగమన సమయము వచ్చినదని మౌల్వీ గారనిరి. అనంతరం కొద్ది కాలము గడిచిన తర్వాత మౌల్వీ గారు అహ్మదీ అయిరి. మౌల్వీ గారు చాలా విధేయులు, సత్యస్వభావికులు, సత్కార్యులై యుండిరి. వారు ఒక సంవత్సరం కష్టపడి తమ తల్లిదండ్రులు, భార్యను అహ్మదియ్య జమాఅత్‌లో చేర్పించిరి.(*రిజిస్టర్ రివాయాత్ సహాబా గైర్ మత్బూఆ సంపుటి 6 పుట 305,306 - కథనము హజ్రత్ మిర్జా గులాం ముహమ్మద్ గారు (రజి) తండ్రి అలీ బఖ్ష్ గారు సక్న ఖాదిర్‌ఆబాద్ జిల్లా అమృత్‌సర్*)

లాలియాం నివాసి హాఫిజ్ ముహమ్మద్ హయాత్ గారు ఒక వ్యాసము "లాలియాంలో అహ్మదియ్యత్" వ్రాసిరి. అందులో ఇట్లు వ్రాసిరి. సూర్య, చంద్ర గ్రహణము వలన హృదయములలో శ్రద్ధ కలిగినది. అదే విధముగా క్రీ.శ. 1894లో సూర్య, చంద్ర గ్రహణ సంకేతము పూర్తి అయినందున ఇమామ్ మహ్దీ అవతరించినారు, ప్రళయ దినము సమీపించుచున్నదనే ఆసక్తి ప్రజలలో ఏర్పడినది. ఇప్పుడు ప్రళయ దిన సమయము సమీపించినందున ఏమి జరుగునోనని ప్రజల హృదయాలలో ఆందోళన మొదలైనట్లు కథనము ద్వారా తెలియును. ఆ కాలములో ఈ సంకేతముల ప్రస్తావన అధికముగా జరుగుచుండెను. హాఫిజ్ ముహమ్మద్ లఖూఖె గారు తమ పుస్తకము 'ఇహ్వాలుల్ ఆఖిరహ్' లోని తమ పంజాబీ పద్యములో ఇమామ్ మహ్దీ అవతరణ సంకేతములను ప్రస్తావించిరి. ఇటులనే లాలియాంలోని ఒక పీఠాధిపతి, సూఫి కవి మియాం ముహమ్మద్ సిద్దీఖ్ లాలి గారు కూడ తమ పద్యములో ఇవే సంకేతములను ప్రస్తావించి యుండిరి. (అనగా ఈ సంకేతముల గురించి వ్రాసిరి.) పదమూడవ రాత్రి చంద్రునికి, 27వ రోజున సూర్యునికి గ్రహణము సంభవించును. 27 అని వ్రాసినారు. 28న సూర్యునికి అని వ్రాయవలెను. పంజాబీ పద్యపు అనువాదమిది. ఈ సంకేతముల గురించి ఇంటింటా ప్రచారము జరుగుచుండెను. సాధారణ ప్రజలలో వర్తమాన ఇమామ్ కొరకు ఆసక్తి యుండెను. ఈ పరిస్థితులలో మౌలానా తాజ్ మహ్మూద్ గారు, ఇతర పలు సజ్జనులు ఉమ్మడి సలహాతో ఒక బృందమును ఏర్పరచుకొని మహ్దీ అలైహిస్సలాంను దర్శించి, వాగ్దత్త మహ్దీ గురించి వివిధ కథనములలో ప్రస్తావించబడిన మొత్తం సంకేతములను శ్రద్ధగా పరిశీలించుటకు ఖాదియాన్ ప్రయాణించాలని నిర్ణయించుకొంటిరి. తద్వారా ఆయా సంకేతములు పూర్తి అయినచో బైఅత్ చేయవచ్చును. ఈ బృందములో ఎన్నుకోబడిన మొదటి ముగ్గురి పేర్లు ఇట్లు గలవు. షేఖ్ అమీరుద్దీన్ గారు, మియాం సాహెబ్ దీన్ గారు, మియాం ముహమ్మద్ యార్ గారు. ఈ బృందము కాలి నడకతోనే ఖాదియాన్‌కు సంకల్పించెను. ఖర్చుల కొరకు అప్పటి నాణెము ప్రకారము కేవలము ఒకటిన్నర రూపాయలే యుండెను. (కొన్ని కథనములలో ఇద్దరు వ్యక్తులతో కూడిన బృందము యుండెను. కేవలము మియాం సాహెబ్ దీన్ గారు, షేఖ్ అమీరుద్దీన్ గారు. ఏది ఏమైనప్పటికి వీరిద్దరి వద్ద కేవలము ఒకటిన్నర రూపాయలే యుండెను.) మార్చి నెల. గోధుమ పంటకు సమయమయ్యెను. వీరు కాలినడకనే రోజు పది, పన్నెండు మైళ్ల ప్రయాణము చేసేవారు. ఆకలి అయినప్పుడు వ్యవసాయదారులతో పండిన గోధుమలు తీసుకొని వరిని ఏన్నుకొని భుజించి పూట గడుపుకునే వారు. ఏదేని గ్రామము, నివాసము సమీపములో యున్నచో అక్కడే నిద్రించేవారు. వందలాది మైళ్ల దూరము ప్రయాణించి (ఈ ప్రయాణము సుమారు 150, 175 మైళ్ల దూరముండవచ్చును.) ఈ ఇద్దరు మిత్రులు (కొన్ని కథనముల ప్రకారము ముగ్గురు మిత్రులు) బటాలా సమీపమునకు చేరుకోగా అక్కడ మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ గారి శిశువులు అడ్డుపడిరి. వారితో ఖాదియాన్ దారి అడిగిరి. ఖాదియాన్ వెళ్లే ఉద్దేశము వారడిగిరి. ఉద్దేశము తెలుసుకొని ఖాదియాన్ వెళ్లకూడదని వారి శిశువులు నివారించి, నవూజుబిల్లాహ్! మహ్దీగా ప్రకటన చేసిన వ్యక్తి అసత్యుడని వారనిరి. అతడు ఒక్క ప్రకటన కాదు, ఏడు ఏడు ప్రకటనలు చేసినాడు. మీరు ఏ ఏ ప్రకటనను విశ్వసింతురు. కనుక ఇక్కడి నుండే తిరిగిపొమ్ము. ఇది విని షేఖ్ అమీరుద్దీన్ గారిట్లు సమాధానమిచ్చిరి. (నిరక్షరాస్యులు అయినను మంచి సమాధానమిచ్చిరి) అతడు ఏడు విభిన్న ప్రకటనలు చేసినను అతడు సత్యవంతుడే. అతడింకా ప్రకటనలు చేయవలసి యున్నది. తమ స్థోమత ప్రకారము నిదర్శనము వారిట్లు ఇచ్చిరి. ఇక్కడ మీరు ఏడుగురు వ్యక్తులున్నారు. నేను ఒక్కడినే. మీరందరు నాతో పోటీ పడగా అందరిని నేను ఓడించినచో నేను ఒక్కడినా ఏడుగురు వ్యక్తులనా. అనగా ఏడుగురిపై భారమయ్యెను. వర్తమాన ఇమామ్ ప్రపంచములోని వివిధ మతములను ఎదురించవలసి యున్నది. కనుక వారింకా ప్రకటనలు చేయుదురు. అప్పుడు వారందరు అవాక్కయిరి. తర్వాత ఇట్లనిరి. బాబు మీరు మా దారిన పొమ్ము. కాని దారి మాత్రం చూపలేదు.

వారిట్లనిరి. కొంత దూరము ముందుకు మేము వచ్చినాము. ఒక సిక్కు వ్యక్తి చాయె కొట్టు యుండెను. అతడు చాయె మొ॥ చేసెను. బిస్కట్లు

అందించెను. షేఖ్‌గారు బటాల్వీ గారి శిశువుల సంఘటన, వ్యవహారము సిక్కుకు చెప్పిరి. అందుకు అతడు విచారము వ్యక్తము చేసెను. అనంతరం ఆ సిక్కు నేను మీకు దారి చూపుతానని అనెను. మీరు తప్పక ఖాదియాన్ పోగలరు. అతడు తన ప్రకటనలో సత్యుడని తెలియుచున్నది. (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గురించి) మరల ఇట్లనెను. మాకు మిర్జా గారు తెలుసు. ఆ సిక్కు చాలా దూరము వచ్చి నేరుగా ఖదియాన్ వెళ్లే దారి చూపెను. అప్పుడు ఖాదియాన్‌కు తారు రోడ్డు లేకుండెను. వీరిద్దరు మిత్రులు  ఖాదియాన్ చేరుకున్నప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మస్జిద్ ముబారక్‌లో కూర్చొని యుండిరి. సమావేశము జరుగుచుండెను. కొందరు అహ్మదియేతర విద్యావంతులు, పీఠాధిపతులు ఆ సమావేశములో కూర్చొని యుండగా హజ్రత్ అఖ్దస్ సంభాషించుచు వారి ప్రశ్నలకు సమాధానములు ఇచ్చుచు, రచించుచుండిరి. పరోక్షముగా అంశమును హృదయములో ఎవరో అందించుచున్నట్లు ఒక వైపు రచించుచు, కలము నడుపుచు మరో వైపు సమావేశములో కూర్చున్న వారితో సంభాషించుచుండిరి. కలము ఆగేది కాదు. కనుక ఇది కూడ ఒక సంకేతముగా మారెను.

ఈ మిత్రులను హుజూర్‌నకు పరిచయం చేసిరి. షేఖ్ గారిట్లు వేడుకొనిరి. హుజూర్ మేము లాలియాం నుండి వచ్చినాము. లాలియాం ఎక్కడున్నదని హుజూర్ అడిగిరి. (చాలా మందికి తెలుసు కావచ్చు తెలియని వారికి చెప్పుచున్నాను. లాలియాం రబ్వా నుండి ఎనిమిది మైళ్ల దూరములో యున్నది. ఇప్పుడు ఒక పెద్ద పట్టణముగా మారినది. అప్పుడు ఆ కాలములో అక్కడి నుండి వచ్చిరి.) అప్పుడు భేరాకు చెందిన హజ్రత్ హకీమ్ నూరుద్దీన్ గారు ఉపస్థితులై యుండిరి. అందుకే లాలియాం వారికి తెలిసియుండెను. హుజూర్ కడానా, లక్‌బార్‌నకు సమీపములో లాలియాం యున్నదని వారనిరి. అందుకు హుజూర్ అవునవును, ఆ లక్, లాలి అనిరి. (ఎందుకనగా వారు లాలి పద్యము వినియుండిరి. అందుకే తెలుసు కావచ్చు) హుజూర్ వీరు మా పొరుగు వారని హజ్రత్ హకీమ్ నూరుద్దీన్ గారనిరి. షేఖ్ గారు, సాహెబ్ దీన్ గారు నిరక్షరాస్యులు అయినందున వారిట్లనిరి. హుజూర్ మేము కూడ (పంజాబీలో) వారి పొరుగువారము. అనంతరం మొత్తం ప్రయాణ పరిస్థితులు, సంఘటనలను హుజూర్ ముందు ప్రస్తావించిరి. బటాల్వీ గారి శిశువుల సంఘటన విని హుజూర్ ఇట్లనిరి. చూడుము ఇతడొక నిరక్షరాస్యుడు. ఇతడు ఎటువంటి సమాధానమిచ్చెను. మాట్లాడకుండా చేసెను. ఇతడికి ఎవరు నేర్పించినారు. అల్లాహ్ నేర్పెను. ఈ పదములను హుజూర్ మూడు సార్లు ప్రవచించిరి. మీరు కొన్ని రోజులు మా వద్ద వుండగలరని హుజూర్ వారితో అనిరి.

మూడు రోజుల వరకు వీరు హుజూర్ సమావేశములో పాల్గొనిరి. హుజూర్ వెంట నడకకు కూడ పోయేవారు. లాలియాం విద్యావంతులు చెప్పిన సంకేతములను కూడ పరిశీలించిరి. పూర్తి అగుచుండగా తమ కనులతో వాటిని తిలకించిరి. తిరుగు ప్రయాణము కంటే ముందు మస్జిద్‌నకు వచ్చి హజ్రత్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం (తన మహ్దికి అందించాలని ఆదేశించిరి) సలాం అందించి బైఅత్‌నకు వేడుకొనిరి. బదులుగా ఇంకా కొన్ని రోజులు మా వద్ద వుండగలరని హుజూర్ తెలిపిరి. ఇది విని షేఖ్ గారు కంటతడి పెట్టుకొని తమ పాదములను ముందుకు జరిపి ఇట్లు వేడుకొనిరి. హుజూర్ ఇంత దూరము వలన మా పాదములు వాచిపోయినవి. ఇంత కష్టమును మేము భరించినాము. మేము మిమ్ములను నిజమైన మహ్దీగా గుర్తించినాము. జీవితము సహకరించునో లేదో తెలియదు. కనుక మా బైఅత్ ఆమోదించగలరు. అప్పుడు మస్జిద్ ముబారక్‌లో వారు ప్రత్యక్ష బైఅత్ చేసిరి.

(మాఖూజ్ అజ్ మాహ్నామా అన్సారుల్లాహ్ రబ్వా జూన్ 1995 పుట 32-34)

హజ్రత్ ఖాజి అక్బర్ రజియల్లాహు అన్హు గారి గురించి అసదుల్లాహ్ ఖురైషీ గారిట్లు వ్రాసిరి. "హజ్రత్ ఖాజి రజియల్లాహు అన్హు గారు అహ్మదియ్య జమాఅత్‌లో ప్రవేశించక ముందు అహ్లెహదీస్‌లో యుండిరి. హజ్రత్ మౌల్వీ బుర్హానుద్దీన్ జిహ్లామీ గారితో అనుబంధముండెను. తమ ప్రాంత ఇమామ్‌గా యుండిరి. ఆ ప్రాంత ప్రజల విద్యా, బోధన పనిలో నిమగ్నమైయుండగా సూర్య, చంద్ర గ్రహణ సంకేతము ఆకాశమున ప్రత్యక్షమైనది. ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం అవతరణ కాలము సమీపించినందును విషయము వారికి ముందే తెలిసియుండెను. సూర్య, చంద్ర గ్రహణ గొప్ప సంకేతము ప్రత్యక్షమైన విషయము వారి శిశువులు, వ్యక్తులలో ప్రస్తావనకు వచ్చెను. నేను 'మింగా' గారి నోట ఈ విషయము విన్నానని వారి మునిమనుమడు బషీర్ అహ్మద్ తెలిపిరి. మేము మౌల్వీ గారితో చదువుచుండగానే సూర్య, చంద్ర గ్రహణ సంకేతము రమజాన్‌లో ప్రత్యక్షమైనది. ఇమామ్ మహ్ది అలైహిస్సలాం ప్రత్యక్షమైనందున వారిని అన్వేషించవలెనని ఖాజీ గారనిరి. ఆ రోజులలో చార్‌కోట్ నివాసులు వస్తు, సామాగ్రి కొనుగోలు కొరకు జీలమ్ వెళ్లేవారు. ఈ కార్యమును ఖాజీ గారు జీలమ్ వెళ్ళే వారికి అప్పగించిరి. అనగా వారు హజ్రత్ మౌల్వీ బుర్హానుద్దీన్ జిహ్లమీ గారితో సమావేశమై సూర్య, చంద్ర గ్రహణము ప్రత్యక్షమైనందున ఇమామ్ మహ్ది అలైహిస్సలాం గురించి మార్గదర్శనము చేయగలరని అడిగి రావలెను. కనుక వారు మౌల్వీ గారితో సమావేశమైరి. హజ్రత్ మౌల్వీ గారు కొన్ని పుస్తకములు ఒక ఉత్తరము హజ్రత్ ఖాజీ గారికి పంపిరి. ఉత్తరము, పుస్తకములు అందకముందే వారొక సత్యస్వప్నము చూచిరి. ఎవరో ఒకరు వారికి మూడు పుస్తకములు చదువుటకు ఇచ్చిరి. వాటిలో మొదటి పుస్తకము చదువుటకు తెరవగా అందులో అసభ్యత నిండియుండెను. అందులో నుండి దుర్వాసన వచ్చుచుండెను. కనుక వారు ఆ పుస్తకమును పారవేసిరి. తర్వాతి రెండు పుస్తకములు తెరవగా వాటి నుండి కాంతి కిరణాలు వెలువడుచుండెను. హజ్రత్ మౌల్వీ బుర్హానుద్దీన్ రజియల్లాహు అన్హు గారు పంపిన పుస్తకములు అందగా వారి సత్యస్వప్నము ఇట్లు పూర్తి అయ్యెను. హజ్రత్ మౌల్వీ గారు పంపిన పుస్తకములలో ఒక పుస్తకము హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనల ఖండనలతో కూడినదై యుండెను. మొదట వారు దానినే చదవడం ప్రారంభించిరి. అందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గురించి బాధాతప్త పదములను చూచి, దానిని చదవడం వదిలి, పార వేసిరి. ఇతర రెండు పుస్తకములు. ఉత్తరము చదివినప్పుడు వాటిని తమ సత్యస్వప్నము ప్రకారము పొందిరి. కనుక మరింత పరిశోధించుటకు సిద్ధమైరి. కనుక మరింత పరిశోధన కొరకు ముగ్గురు సభ్యులను ఖాదియాన్ పంపిరి. ఆ ముగ్గురు సభ్యులు ఖాదియాన్ వచ్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హస్తముపై బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి. ఈ బృందము కూడ ఖాదియాన్ చేరుకోగా మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ వారిని నివారించెను. వీరు ముగ్గురు తిరిగి పోయే బదులు ఖాదియాన్ చేరుకొనిరి. అక్కడికి చేరుకొని అల్లాహ్ కృపానుసారము బైఅత్ చేసిరి. ఇక్కడ మరో చెప్పుకోదగ్గ విషయమేమనగా కథనములలో వచ్చినట్లు ప్రతి ఒక్కరితో జరిగినట్లే వీరితో జరిగెను. ఈ బృందము బటాలా చేరుకోగా మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ వారిని అడ్డుకొనిరి. కొంత మర్యాదలు కూడ చేసిరి. మీరు అనవసరముగా అనేక రోజులు ప్రయాణించి బాధలు భరించి ఖాదియాన్ వెళ్లుచున్నారు. మీరు

## ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

**"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని  వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా  గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)**

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

సుదూర ప్రాంతములో యుంటున్నందున మీకీ విషయము తెలియదు. మిర్జా గారి వ్యాపారమంతా బూటకమే. అందుకే మీరు తిరిగి వెళ్లిపోగలరు. మౌల్వీ గారు ఇలా చెప్పడమే కాక నగర శివారు వరకు వచ్చి వదిలి పోయిరి. వారితో విడిపోయిన తర్వాత తిరిగి వెళ్లిపోయే బదులు వీరు ముగ్గురు ఖాదియాన్ చేరుకొనిరి. అక్కడికి చేరుకొని అల్లాహ్ కృపానుసారము బైఅత్ చేసిరి. అనంతరం ఖాజీ గారు మొదట ఉత్తరము ద్వారా బైఅత్ చేసి, తర్వాత ఖాదియాన్ చేరుకొని ప్రత్యక్షముగా బైఅత్ చేయు అదృష్టము పొందిరి.(మాఖూజ్ అజ్ తారీఖె అహ్మదియ్యా జమ్మూకాశ్మీర్ రచన అసదుల్లాహ్ ఖురైషీ గారు పుట 57-59)

హజ్రత్ మౌలానా అబుల్ అతా జాలంధరి గారి తాత ఖాజీ మౌలా బఖ్ష్ గారు నవా తహ్సీల్ జిల్లా జాలంధర్‌లో ప్రముఖ అహ్లె మదీస్ ఉపన్యాసకులుగా యుండిరి. సూర్య, చంద్ర గ్రహణ సంకేతము ప్రత్యక్షమైనప్పుడు వారొక ఖుత్బాలో ఇట్లు స్పష్టముగా తెలిపిరి. పవిత్ర రమజాన్ నెలలో 13, 28వ తేదీలలో చంద్ర గ్రహణము, సూర్య గ్రహణము సంభవించినవి. ఇది ఇమామ్ మహ్దీ అవతరణ సంకేతములలో ఒకటి. కనుక ఇమామ్ మహ్ది ఎప్పుడు, ఎక్కడి నుండి ప్రత్యక్షమగునో మనము నిరీక్షించవలెను. ఈ ఖుత్బా ఎంతో ప్రభావము చూపెను. (హజ్రత్ మౌలానా అబుల్ అతా జాలంధరి గారి తాత) ఖాజీ మౌలా బఖ్ష్ గారు స్వయముగా స్వీకరించే అవకాశము పొందలేదు. కాని వారి పెద్ద కుమారుడు అనగా హజ్రత్ మౌలానా అబుల్ అతా జాలంధరి గారి తండ్రి మియాఁ ఇమాముద్దీన్ గారికి ప్రకటనకర్త విషయము తెలియగా కొంత మేరకు చదివి, గ్రహించిన తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను బలపరచి బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి.(మాఖూజ్ అజ్ మాసపత్రిక అల్‌ఫుర్ఖాన్ అక్టోబర్ 1967. సౌజన్యము మాసపత్రిక అన్సారుల్లాహ్ రబ్వా మే 1994 పుట 84)

హజ్రత్ గులాం అహ్మద్ ముజ్తబా రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లు తెలిపిరి. "క్రీ.శ.1901లో నేను హాంకాంగ్‌లో ఉద్యోగము చేయుచున్నప్పుడు దుర్రె సమీన్‌ను నేను చూచినాను. సవరణకర్త అవతరణ కొరకు కాలము యాచించుచుండెను. విద్యావంతులలో ఏర్పడిన విభేదాల తీరును చూచి ఆయా విభేదముల నుండి ప్రతి వివేకి విసిగిపోయి ఒక సవరణకర్త అన్వేషణలో యుండెను. దుర్రెసమీన్ చూచి ఈ వ్యక్తి సత్యుడైనచో అదృష్టమే లేనిచో ఈ వ్యక్తి అసత్యములో హద్దులు దాటెనని నేనొక నిర్ణయానికి వచ్చియుంటిని. (ఇది ఎంతో గొప్ప పుస్తకము) ఇంతలోనే 'ఇజాల ఔహామ్' ను కూడ నేను దర్శించితిని. కాని హాంకాంగ్‌కు ఎవరు పంపినారో తెలియదు. నేను 'ఇజాల ఔహామ్' ను మొత్తం చదివినాను. ఈ పద్ధతిలోనే నేను 'ఇజాల ఔహామ్' గురించి ఇమామ్ మస్జిద్ హాంకాంగ్‌తో సంభాషించినాను. ఖసీదహ్ నీమతుల్లాహ్ వలియుల్లాహ్ ఫార్సీ ఇమామ్ మస్జిద్ హాంకాంగ్ వద్ద యుండెను. దానిని చదవడంతో మహ్ది అవతరణ కాలము సమీపములో యున్నదని మాకు చాలా సహాయము లభించెను. నా స్వర్గీయ తండ్రి పఖీహ్‌గా యుండిరి. రమజాన్‌లో సూర్య, చంద్ర గ్రహణము సంభవించినప్పుడు మహ్ది అలైహిస్సలాం జన్మించినారని నా తండ్రి గారనిరి.(రిజిస్టర్ రివాయాత్ సహాబా ఘైర్ ముత్బూఅ సంపుటి 7 పుట 116 - కథనము హజ్రత్ గులాం ముజ్తబా గారు (రజి) సక్న రసూల్‌పూర్ తహ్సీల్ ఖారియాఁ జిల్లా గుర్దాస్‌పూర్)

మౌలానా ఇబ్రాహీమ్ బఖాపూరి రజియల్లాహు అన్‌హు ఇట్లు తెలిపిరి. "ఒక తండ్రి కొడుకులిద్దరు మౌల్వీ అబ్దుల్ జబ్బార్ గారి వద్దకు వెళ్లి ఇమామ్ మహ్ది అవతరణ కొరకు సూర్య, చంద్ర గ్రహణ ప్రస్తావమున్న హదీసు సరియైనదేనా ? అని ప్రశ్నించిరి. మౌల్వీ గారిట్లు తెలిపిరి. హదీసు సరియైనదే. కాని మీరు మిర్జా గారి ప్రకటన మోసములో చిక్కుకోదూడదు. ఎందుకనగా వారు దీనిని తమ ప్రకటనకు సాక్ష్యముగా ప్రవేశపెట్టుచున్నారు. వాస్తవానికి ఈ హదీసు ప్రకటనకు సాక్ష్యముగా కాక ఇమామ్ మహ్ది పుట్టుక గురించి గలదు. తండ్రి ఇట్లనెను. మౌల్వీ గారు! నేను మీతో ప్రశ్నించిన విషయమునకు మీరు సమాధానమిచ్చినారు. అది ఎవరిని బలపరచునో అను విషయమిట్లు గలదు. నా జీవితమంతా వాజ్యములలో గడిచినది. నేను దావా చేయనంత వరకు ప్రభుత్వము నన్ను సాక్ష్యము తీసుకరావలెననలేదు. ఇదే పరిస్థితి మిర్జా గారిది. వారి ప్రకటన ముందుగానే యున్నది. ఇప్పుడీ సూర్య, చంద్ర గ్రహణములు వారి ప్రకటనకు సాక్ష్యముగా నిలిచినవి. అందుకు మౌల్వీ గారు మౌనం వహించిరి. తండ్రీ కొడుకులిద్దరు తమ ఇంటికి తిరిగి పోయిరి".

(రిజిస్టర్ రివాయాత్ సహాబా ఘైర్ ముత్బూఅ సంపుటి 8 పుట 4 - కథనము హజ్రత్ మౌలానా ఇబ్రాహీమ్ గారు బఖాపూరి)

సయ్యద్ నజీర్ హుసేన్ షాహ్ గారిట్లు తెలిపిరి. "సూర్య, చంద్ర గ్రహణము సంభవించినప్పుడు నేను నా గృహములోనే యుంటిని. ఇది హజ్రత్ మిర్జా గారి సత్యమునకు నిదర్శనమని మా తండ్రి గారనిరి. ఈ విషయము నన్ను ప్రభావితము చేసినందున నాకు బైఅత్ చేయు అనుగ్రహము కలిగినది".(రిజిస్టర్ రివాయాత్ సహాబా ఘైర్ ముత్బూఅ సంపుటి 10 పుట 237 - కథనము హజ్రత్ సయ్యద్ నజీర్ హుసేన్ షాహ్ (రజి) ఘటాలియాఁ, జిల్లా సియాల్‌కోట్)

అనంతరం స్వీకరించే అనుగ్రహము కూడ లభించినది.

సయ్యద్ జైనుల్ ఆబిదీన్ వలియుల్లాహ్ షాహ్ గారిట్లనిరి. "ఆ కాలములో ముస్లిములు నాశనమైనారను విషయము అందరి నోట వినబడేది. ఇది పదమూడవ శతాబ్ది చివరి కాలము. కనుక హజ్రత్ ఇమామ్ మహ్ది అవతరించే కాలమిది. వారి తర్వాత హజ్రత్ ఈసా కూడ అవతరింతురు. కనుక ఆ సమయము సమీపించుచున్నది, సూర్య, చంద్ర గ్రహణము కూడ హజ్రత్ హహ్ది కాలమునకు ప్రత్యేకమైనది. అది సంభవించినది. హజ్రత్ తల్లి గారు ఆ మహ్ది, ఈసా అవతరణను ఎంతో సంతోషముతో ప్రస్తావించేవారు".(రిజిస్టర్ రివాయాత్ సహాబా ఘైర్ ముత్బూఅ సంపుటి 11 పుట 142-143- కథనము హజ్రత్ సయ్యద్ జైనుల్ ఆబిదీన్ వలియుల్లాహ్ షాహ్ (రజి) సక్న సహోలా జిల్లా రావల్పిండి)

ఈ విధముగా మొత్తం కుటుంబమునకు అహ్మదియ్యత్ స్వీకరించే అనుగ్రహము అల్లాహ్ ప్రసాదించెను.

హజ్రత్ మిర్జా అయ్యూబ్ బేగ్ గారిట్లనేవారు. "రమజాన్ నెలలో సూర్య, చంద్ర గ్రహణము సంభవించే భవిష్యవాణి దారె ఖుత్నీ మొ॥ హదీసులలో మహ్ది సంకేతముగా ప్రస్తావించబడినది. క్రీ.శ. 1894లో రమజాన్ నెలలో మొదట చంద్ర గ్రహణము సంభవించినది. అదే రమజాన్‌లో సూర్య గ్రహణము సంభవించే రోజులు సమీపించినప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో కలిసి ఈ గ్రహణ సంకేతమును తిలకించుటకు, సూర్య గ్రహణ నమాజ్ చదువుటకు సోదరులిద్దరు కలిసి లాహోర్ నుండి రాత్రి 11.00 గం॥లకు బటాలా చేరుకొనిరి. మరుసటి రోజు ఉదయాన్నే సూర్య గ్రహణము సంభవించవలసి యుండెను. (ఈ నవ యువకులకు ఎంత ఆసక్తి యుండెనో చూడగలరు.) తీవ్ర గాలి వీచుచుండెను, మేఘాలు కమ్ముకొని మెరుపులు పడుచుండెను. గాలి వ్యతిరేక దిశలో వీచుచున్నందున కనులలో దుమ్ము పడుచుండెను. (బటాలా నుండి ఖాదియాన్‌కు కాలి నడకన పోవుచుండిరి.) పాదములు కదులుట కష్టమైనది. మెరుపు మెరిచినప్పుడే దారి కనిపించేది. వారి వెంట వారి ప్రాంత మిత్రుడు మౌల్వీ అబ్దుల్ అలీ గారు కూడ యుండిరి. (మొత్తం ముగ్గురుండిరి.) ఏది ఏమైనప్పటికి రాత్రికి రాత్రి ఖాదియాన్ చేరుకోవాలని అందరు సంకల్పించిరి. (అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో కలిసి సూర్య గ్రహణ నమాజ్ చదవాలని ఆశించిరి.) ముగ్గురు కలిసి దారిలో నిలిచి ఎంతో దుఃఖముతో ఇట్లు దుఆ చేసిరి. భూమ్యాకాశముల అధినేత అయిన ఓ అల్లాహ్! మేము నీ బలహీన దాసులము. నీ మసీహ్‌ను దర్శించుటకు వెళ్లుచున్నాము. మేము కాలినడకన ప్రయాణము చేయుచున్నాము. చలి పెడుతుంది. నీవే మమ్ములను కరుణించి దారిని సులభతరం చేయుము. ఈ వ్యతిరేక (అనగా వ్యతిరేకముగా వీచుచున్న) గాలిని నివారించుము. దుఆలోని తుది పదము ముగియకముందే గాలి దిశ మార్చుకొనెను. గాలి ముందటి నుండి వీచే బదులు వెనుక నుండి వీచడం మొదలైనది. ప్రయాణములో సహకరించినది. (అనగా వెనుక ఎంత వేగముగా వీచినదనగా వారి ప్రయాణము సులభతరమైనది. అడుగులు సులభముగా పడడం మొదలైనవి.) గాలిలో లేచి పోవుచున్నామని అనిపించుచుండెను. కొద్ది సమయములోనే నదీ వరకు చేరుకున్నాము. ఇక్కడ కొన్ని చినుకులు పడడం మొదలైనవి. నదీ సమీపమున ఒక గుడారముండగా అందులోకి వెళ్లినాము. ఆ రోజులలో

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 25 JUL 2019 Issue No. 30

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

గుర్దాస్‌పూర్ జిల్లా అధిక రోడ్లపై దోచుకునేవారు. నిప్పు రాజేసి చూడగా గుడారము ఖాళీగా యుండెను. అందులో రెండు మొద్దులు, ఒక ఇటుక పడి యుండెను. ప్రతి ఒక్కరు ఒక్కొక్కటి తల క్రింద పెట్టుకొని నేలపై నిద్రకు ఉపక్రమించిరి. కొద్ది సమయము తర్వాత నిద్ర లేచి చూడగా నక్షత్రములు కనిపించుచుండెను. ఆకాశము స్పష్టముగా యుండి, మబ్బులు, గాలి దుమారము నామారూపాల్లేకుండా పోయెను. వెంటనే బయలు దేరి (రమజాన్ నెల కాబట్టి) సెహ్రీ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గృహములో చేసిరి. ఉదయం హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో కలిసి గ్రహణ నమాజు చదివిరి. మౌల్వీ ముహమ్మద్ అహ్సాన్ అమ్రూహి గారు మస్జిద్ ముబారక్ పైన నమాజ్ చదివించిరి. సుమారు మూడు గం॥ ఈ నమాజ్ మొ॥ (నమాజ్, ఖుత్బా) కార్యములు కొనసాగినవి. అనేక మిత్రులు అద్దములపై దవాతు వేసుకొని గ్రహణము చూడడంలో నిమగ్నమై యుండిరి. ఇంకా అల్ప ఎర్రదనము అద్దముపై మొదలు కాగానే గ్రహణము మొదలైనదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఒకరు తెలిపిరి. వారు ఆ అద్దము తిలకించగా చాలా అల్పముగా కనిపించెను అనగా అప్పుడే గ్రహణము మొదలయ్యేను. ఈ గ్రహణమును మనము చూచినాము కాని ఇంత అల్పముగా వున్నందున ప్రజలు దీనిని తిలకించలేరు, కనుక ఈ గొప్ప సంకేతము సందేహాస్పదమగునని హుజూర్ అనిరి. హుజూర్ అలైహిస్సలాం చాలా సార్లు దానిని ప్రస్తావించిరి. కాని కొద్ది సమయములోనే ఆ సూర్యుని చీకటి అనగా గ్రహణము పెరగసాగెను. తుదకు సూర్యుని అధిక భాగము చీకటిమయమయ్యెను. నేడు మేము స్వప్నములో ఉల్లిగడ్డ చూచినాము. దీని అర్థము దుఃఖము. ఆరంభములో అల్పముగా యున్నందున కొంత బాధ కలిగెను. కాని చివరలో అల్లాహ్ సంతోషము చూపెనని హుజూర్ అనిరి".(అస్హాబె అహ్మద్ సంపుటి 1 పుట 92-94 కథనము మిర్జా అయ్యూబ్ బేగ్ (రజి) గారు)

మౌల్వీ గులాం రసూల్ గారిట్లనిరి. "క్రీ.శ.1894లో సూర్య, చంద్ర గ్రహణము సంభవించినప్పుడు నేను లాహోర్‌లో మౌల్వీ అబ్దుల్ మన్నాన్ గారితో తిర్మిజీ షరీఫ్ చదువుచుంటిని. విద్యావంతుల ఆందోళన, చింతన నా హృదయమును ప్రభావితము చేసెను. విద్యావంతులు ప్రజలను మభ్యపెట్టుచున్నను ఈ నిజమైన సంకేతమును చూచి ప్రజలు వేగంగా హజ్రత్ అఖ్దస్ వైపు ఆకర్షితులైదురని అంతర్గతంగా భయపడుచుండిరి. హాఫిజ్ ముహమ్మద్ లఖూఖె గారు ఆ రోజులలో మూత్ర పిండములోని రాళ్ళ శస్త్ర చికిత్సకు లాహోర్ వచ్చియుండిరి. నేను కూడ వారి సేవలో హాజరైనాను. వారిని ప్రజలిట్లడిగిరి. మీరు మీ పుస్తకము "ఇహ్వాలుల్ ఆఖిరహ్"లో ఈ సంకేతమును స్పష్టముగా వ్రాసిరి. ప్రకటనకర్త హజ్రత్ మిర్జా గారున్నారు. ఈ సంకేతమును తనకు సాక్ష్యముగా నిర్ణయించుచున్నారు. మీరీ విషయములో ఏ అభిప్రాయమును అవలంభింతురు ?. వారిట్లనిరి. నేను తీవ్ర అనారోగ్యముతో బాధపడుచున్నాను. కోలుకున్న తర్వాత ఏమైనా చెప్పగలను. కాని నా కుమారుడు అబ్దుర్రహ్మాన్ ముహియుద్దీన్ హజ్రత్ మిర్జా గారి వ్యతిరేకత నుండి నివారించుచున్నాను. అల్లాహ్ రహస్యములు విచిత్రముగా నుండును. కాని వారు కోలుకోలేదు. త్వరలోనే మృతి చెందిరి. (రచయిత ఇట్లనిరి) ఈ విషయములతో నేను హజ్రత్ అఖ్దస్ సత్యము గురించి పూర్తి నమ్మకముతో యుంటిని. కాని హదీస్ విద్యను పూర్తి చేసుకొనుటకు అమృత్సర్ వెళ్లియుంటిని. అక్కడ రెండు మూడు సంవత్సరములు యుండి హదీస్ విద్య పూర్తి చేసుకొని దారుల్ అమాన్ వచ్చి హజ్రత్ అఖ్దస్ బైఅత్ చేసే అనుగ్రహము పొందినాను".(అస్హాబె అహ్మద్ సంపుటి 10 పుట 178 కథనము హజ్రత్ మౌల్వీ గులాం రసూల్ రాజేకి (రజి) గారు)

హజ్రత్ భాయి అబ్దుర్రహ్మాన్ గారు ఖాదియానీ ఇట్లు తెలిపిరి. "క్రీ.శ.1894 రమజాన్ నెలలో మహ్దీ ఆఖిరుజ్జమాన్ అవతరణ గురించి ప్రఖ్యాత సంకేతము సూర్య, చంద్ర గ్రహణము పూర్తి అయినది. ఆ దృశ్యము నేటికి నా కనుల ముందు గలదు. మా ప్రధానోపాధ్యాయులు మాస్టర్ మౌల్వీ జమాలుద్దీన్ గారు ఈ సంకేతము పూర్తి అయినప్పుడు మహ్దీ ఆఖిరుజ్జమాన్‌ను ఇక అన్వేషించాలని పాఠశాల గది లోపల మొత్తం తరగతిని ఉద్దేశించి (అనగా తరగతి ముందట) ప్రసంగించిన ఆ పదములు నా చెవులలో నేటికి మ్రోగుచున్నవి. వారి రాకకు చెందిన అతి ముఖ్య సంకేతము పూర్తయినందున వారు తప్పక ఒక గుహలో అవతరించి యుండవచ్చును. నేను కూడ తరగతిలో యుంటిని. ఆ గది, స్థానము, బాలుల గుంపు ఇంకా నా కనుల ముందు గలదు. మౌల్వీ గారు కూర్చొని చెప్పిన కుర్చీ, హస్తము గట్టిగా కొట్టి ఈ వార్త వినిపించిన ఆ బల్ల దైవాస్థానములో మౌల్వీ గారు సాక్ష్యమిచ్చినారని తప్పక సాక్ష్యమిచ్చును. స్వయముగా ఈ వార్త వినిపించినను స్వీకరించకుండానే తుది శ్వాస విడిచిరి. (భాయి అబ్దుర్రహ్మాన్ గారిట్లనిరి) 'మహ్దీ ఆఖిరుజ్జమాన్' అను పదము నా చెవులకు ఇంకా పరిచయము కాకుండెను. వారొక "గుహలో జన్మించుట', వారి 'అవతరణ పెద్ద సంకేతము' ఈ పదములు నా కొరకు మరింత విచిత్రముగా యుండెను. నేను మిడిల్ విద్యార్థిని. స్వభావములో అన్వేషించే అలవాటు యుండెను. సిగ్గు, గౌరవము వలన ఉపాధ్యాయునితో అడగలేక పోయినాను. తుదకు తోటి విద్యార్థులతో ఈ సమస్యకు పరిష్కారము కనుగొన్నాను. వారు కొనసాగుచున్న తమ విశ్వాసము, అభిప్రాయము ప్రకారము విషయమంతా వివరించిరి. నా హృదయములో ఏర్పడిన ప్రభావములు, ఈ కథనములను విని నా ఆధ్యాత్మికతలో పెరుగుదల వచ్చిన విషయములిట్లు గలవు. (8వ తరగతి విద్యార్థి ఆలోచన ఎంత చురకుగా యుండెను చూడగలరు.)

ఒకటి: 13 వందల సం॥ల క్రితం ఒక సంఘటన గురించి తెలుపుట, అది మిత్రులు, శత్రులు అందరికి తెలియుట, నిర్ణీత సమయమున పూర్తి అగుట.

రెండవ విషయము: నాకు ఆలోచన కలిగినదేమనగా ఈ సంఘటన మానవ ప్రయత్న ఫలితము కాదు. మానవ వశములో లేని ఆకాశమునకు చెందినది. మానవుని ఎటువంటి జోక్యము ఇందులో లేదు. మూడవ విషయము: మహ్దీ ఆఖిరుజ్జమాన్ అవిశ్వాసమును దూరము చేయవలసి యుండెను. ఇస్లాంను పెంచుట, ముస్లిం సైన్యమును సిద్ధము చేసి అవిశ్వాసులను ఖడ్గముతో అంతము చేయవలసి యుండెను. ముస్లిముల విజయముల ఆలోచన. నాలుగవ విషయము: దుఆ, దాని వాస్తవికత, దేవుడు దాసుల అభ్యర్థనను వినుట, ఆమోదించుట. ఎందుకనగా ఈ సమాజ సజ్జనులు మహ్దీ ఆఖిరుజ్జమాన్ కొరకు దుఆలే చేసినారు. తుదకు అవి ఆమోదించబడినవి. ఐదవ విషయము: ఈ విషయములు ఇస్లాం సత్యమునకు స్పష్టమైన, గట్టి నిదర్శనములు. ఇస్లాం ధర్మమే అల్లాహ్‌కు ప్రియమైనది, అల్లాహ్ వరకు చేర్చు ధర్మము.

ఈ ఐదు విషయములు సున్నితముగా నా హృదయమును ప్రభావితము చేసినవి. ఈ సంఘటన నా విశ్వాసమునకు ప్రగతి, తాజాదనము అందించగా అధ్యాత్మికతను పెంచెను. నేను మహ్దీ ఆఖిరుజ్జమాన్‌ను పొందుటకు వ్యాకులమైతిని. అతన్ని పొందుటకై నాకు దుఆ చేయు అలవాటైనది. నేను రాత్రి జాగారము, పగలు వ్యాకులమయ్యేవాడిని. పిన్న వయస్కుడైనను మహ్దీ ఆఖిరుజ్జమాన్ అన్వేషణ ఆలోచనలో నేను తెలియకుండానే నిర్మానుష్య భవనములలోకి వెళ్లి అరిచి, అరిచి, అనేక సార్లు విలపించుచు ఆ పవిత్ర ఉనికిని పొందుటకు కోరికలు కోరేవాడిని. (అస్హాబె అహ్మద్ సంపుటి 9 పుట 11-13 )

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz